# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 21, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## బిఆర్ఎస్ పార్టీలో వర్గ విబేధాలు మరోసారి భగ్గుమన్నాయి



ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

16లో..

# కండీషన్స్ అప్లయ్..!

ధాన్యం కొనుగోళ్లలో దళారుల దందా షురూ..!!

కల్లాల్లోనే మొదలైన కాంటాలు

రైతుల నుంచి రైస్‌మిల్లర్లు.. దళారుల కొనుగోళ్లు

భారీగా నష్టపోతున్న రైతన్నలు





**జనగామటౌన్/బచ్చన్నపేట, ప్రభాతవార్త :** జనగామ జిల్లాలోని పలు మండలాలు గ్రామాల్లోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయి. ఇక కండీషన్స్ అప్లయ్ అంటూ ధాన్యం కొనుగోళ్లలో దళారుల దందా షురూవైంది. దీంతో కల్లాల్లోనే కాంటాలు మొదలుపెట్టి రైతన్నను నిలువును ముంచేస్తున్నారు. వీరికి తోడుగా రైతుల నుంచి నేరుగా రైస్‌మిల్లర్లుతోపాటు దళారుల కొనుగోళ్లు ప్రారంభం కావడంతో ఆరుగాలం కష్టించి పండించిన పంటలను రైతన్నలు ప్రభుత్వ ధరకు కాకుండా దళారుల చేతికి అప్పగిస్తూ భారీగా నష్టపోతున్నారు. జిల్లాలో ధాన్యంకొనుగోళ్లలో రైస్‌మిల్లర్లతో పాటు దళారుల దందాకూడా జోరుగా ఊపందుకుంది. రైతులనుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధరను కాకుండా తక్కువ ధరకు కొనుగోళ్లు చేయడమే కాకుండా రైతన్న విక్రయించే ప్రతీ క్వింటాల్ ధాన్యంకు తరుగుపేరిట భారీగా కోతపెడుతుండడంతో రైతన్న నిలువునా మోసపోతున్నాడు. దళారులు అప్పటికప్పుడు డబ్బులు ఎరచూపి రైతన్నలను నట్టేటా ముంచేస్తున్నారు.

ఈనేపథ్యంలో కల్లాల్లోనే దళారులు కాంటాలు పెడుతుండడంతో రైతులు వారికి ధాన్యం విక్రయించేస్తున్నారు. ఈదందా జిల్లాలోని అన్ని మండలాల్లో అక్కడక్కడ జరుగుతూనే ఉంది. జిల్లాకేంద్రంలోని మార్కెట్ యార్డుకు ధాన్యం వెల్లువలా వస్తుండడంతో యార్డు ధాన్యంకుప్పలతో కిక్కిరిసి పోయింది. కాగా, యార్డులో దళారులు తక్కువ పేరిట రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ ధరకు వారు విక్రయిస్తు రైతన్నను నిలువునా ముంచేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు కళ్లాల్లో నుంచి ధాన్యంను యార్డుకు తరలించడం, తేమ పేరిట ధాన్యం ఆరబోయడం, వర్షం వస్తే కొట్టుకపోవడం ఇదంతా ఎందుకని దళారులకు ఎంతోకొంతకు విక్రయిస్తుండడంతో ఇదే అదనుగా భావించిన దళారులు రైతన్నలను పలు ఆంక్షలు పెట్టి మరీ దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

2లో..

# మండుతున్న.. ఎండలు



ఉక్కపోతతో జనం విలవిల

నిర్మానుషంగా మారుతున్న రోడ్లు

పరకాలలో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**పరకాల ప్రభాత వార్త:** రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. మాడలు మలమల మాడుతున్నాయి. ఎండల ప్రచండంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతూ భానుడి ప్రభావంతో జనం విలవిలలాడుతున్నారు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఎక్కడ చూసినా ప్రజలు శీతల పానీయాలు సేవిస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే భానుడి భగభగలతో జనాలు విలవిల్లాడుతున్నారు. ఉదయం 8 గంటలకే ఉప్పెనల ఎండలు ఆరంభమై సాయంత్రం 6 గంటల వరకు తీవ్రంగా ఉంటున్నాయి. ఏప్రిల్ నెలలో ఎన్నడూ లేనంత ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. తాజాగా అదివారం పరకాలలో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.



2లో..

# ఏజెన్సీలో జీవో నం.3ని చట్టం చేయాలి



2లో..

5వ షెడ్యూల్డ్ భూభాగంలో హక్కుల అమలుకు ఉద్యమిస్తామంటున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్..

అధికారుల నిరక్ష్యంతో ఆదివాసి చట్టాలు నిర్వీర్యం...

ఏజెన్సీలో వలసలను నియంత్రించాలి.

ములుగు జిల్లా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక.

ఆదివాసి సంక్షేమ పరిషత్ పాత జిల్లా కమిటీ రద్దు.

సమావేశంలో పాల్గొన్న ఏఎస్పీ,ఏటిఎ రాష్ట్ర జిల్లా నాయకులు.

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** ఏజెన్సీలో అధికారుల నిరక్ష్యంతో రోజురోజుకి నిర్వీర్యం అవుతున్న ఆదివాసి చట్టాల పటిష్టతకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఐక్యంగా ముందుకు కదులుతున్నారు.తమ భావితరాల భవిష్యత్తు మనుగడకు పటిష్ట పునాదులకు అడుగులు వేస్తున్నారు.ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీల హక్కుల అమలుకు పోరు తప్పేలా లేదనిపిస్తుంది.ఏజెన్సీ ప్రాంతంలో స్వయంపాలనకు ఉద్యమిస్తూన్నారు.

# కండీషన్స్ అప్లయ్...!

మొదటిపేజీ తరువాయి

బచ్చన్నపేట మండలంలో..:

బచ్చన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కాంటాలు మొదలయ్యాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కవాటం వాటికి పోటీగా దళారులు దందా షురు చేశారు. తరుగు పేరుతో కొంత, ధరలో మరికొంత కోత పెట్టి మరికొంత నిలువు దోపిడి చేస్తు కల్లాల్లోనే కొనుగోళ్ల షురూ చేశారు. రైతులనుంచి రైస్ మిల్లర్ లతో పాటు దళారులు కొనుగోళ్ల ప్రారంభించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల చేయాలని చెప్పిన అందుకు సంబంధించిన నగదు కేటాయింపు ఆలస్యం కావడంతో ధాన్యంను ఎవ్వరు కొనుగోలు చేసినా అడ్డుకోవద్దని అనటం దానితో ఇప్పటికే సొసైటీలు, సహకార మహిళ సమాఖ్యలు, ధాన్యం సేకరణ అనేది అలస్యం అవుతుంది. మండలంలోని ముఖ్యంగా సాల్వాపూర్, పడమటికేశాపూర్, మనసానపల్లి, లింగంపల్లి, ఆలింపూర్, కట్కూర్, నారాయణపురం, పోచన్నపేట గ్రామాలలో ప్రవేటు దాళరు దందా జోరుగా సాగుతుంది, కొందరు ప్రజాప్రతినిధులు ఉన్న గ్రామాలలో దళారులదే రాజ్యాంగ ఉన్నట్లు వ్యవహరిచడం పట్ల ప్రజాప్రతినిధులకు దాళరులకు ఏమైనా ఒప్పందం కుదుర్చుకున్నరా అనే అనుమానం మండలంలోని రైతులు, ప్రజలు చర్చించుకున్నట్లు బహటంగా వినిపిస్తున్నాయి. దాన్ని సొమ్ము చేసుకుంటూ దళారులు కల్లాలోనే ధాన్యాన్ని కొనుగోళ్ల చేస్తున్నారు. ఆకాల వర్షం, ధాన్యం ఆరబోత, ధాన్యం డబ్బులు రావడం ఆలస్యం కంటే క్వింటాళ్కు 7కిలోల తరుగు అయిన, ప్రతి క్వింటాళ్ కు రూ.300 నుండి రూ.1000 వరకు నష్టపోతున్న దళారులను ఆశ్రయించి ధాన్యం అమ్మి తమ భారాన్ని దించుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు కర్షకులు. నెలరోజులుగా వరి కోతలు మొదలయ్యాయి. పంట పోలాల్లోనే ధాన్యం కుప్పలు ఉన్నాయి. రైతులు ధాన్యం విక్రయాలను రోడ్లపై ఆరబోశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పోటిగా దళారులు రంగంలోకి దిగి కల్లాల్ల వద్దే వడ్లను కొనుగోలు చేస్తున్నారు. ఐతే కండిషన్ అప్లయ్ అంటూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. 40కిలోల బస్తాకు 4కిలోల తరుగు తీయడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర కంటే క్వింటాకు రూ.300 నుండి రూ.1000 వరకు తక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దళారుల జోరుతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులు దళారుల చేతిలో దగా పడుతున్నారు. తరుగుతో పాటు ధరలో కోత పెట్టి అడ్డగోలుగా కొనుగోళ్ల చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు చెప్పిందే ధరగా మారింది. పెట్టుబడి కోసం అప్పు చేసి సాగు చేసిన రైతులు.. డబ్బుల కోసం వ్యాపారులు చెప్పిన రేటుకు అమ్మేస్తున్నారు. దళారుల లూటీతో ఒక్కో రైతు 50వేల నుంచి లక్ష వరకు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. రహదారుల పై ధాన్యం ఆరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు రైతన్నలు. ధాన్యం రైతుల దగా పడకుండా.. దళారుల దోపిడీపై అధికారులు ఉక్కు పాదం మోపాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.





## ఎండ ప్రచండ ప్రతాపం చూపిస్తున్న భానుడు

మొదటిపేజీ తరువాయి

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మరో రెండు మూడు రోజులు ఉష్ణోగ్రతలు ఇలాగే పెరుగుతూ ఉంటాయని వడగాలులు విస్తాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్ లోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. మేలో మరింత ఎండలు ముదిరే అవకాశం ఉంది.

రోడ్లమీద జనం లేక..

వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉండడంతో మధ్యాహ్నం వేళలో రోడ్లన్నీ నిర్మానుషంగా మారిపోతున్నాయి. ఎండలకు తోడు వడగాలులు కూడా వీస్తుండడంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. దీంతో ఎక్కడ చూడాలన్న రోడ్లపై ఒక్కరూ కనిపించడం లేదు. ప్రధాన రహదారులు నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. ఉదయం నుంచి 12:30 గంటల లోపు పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి..

ఎండ వేడిమితో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. బయటకు వెళ్లాలంటే బాబోయ్ ఎండ, ఇంట్లో ఉంటే ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. వేసవి ఉష్ణోగ్రతం అత్యధిక స్థాయికి చేరుకోవడంతో ఫ్యాన్లు, కూలర్లు కూడా సరిపోవడం లేదు. ఫ్యాన్లు వేసిన వడగాలి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసరమైతే బయటకు వచ్చిన సమయాల్లో కూడా ఎండ నుంచి రక్షణ పొందేందుకు గొడుగులు, టోపీలను ఆశ్రయిస్తున్నారు. మరో వక్క దాహార్తిని తీర్చుకోవడానికి శీతల పానీయాలు చెరుకు రసం, లస్సి జ్యూస్ లాంటివి సేవిస్తున్నారు. రోడ్డు పక్కన సోడా బండ్లకు భలే గిరాకీ ఉంటుంది. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలు, కీర దోసకాయలు, మజ్జిగ తీసుకుంటే వేసవి తాపం మరింత ఉపశమనం పొందవచ్చునని కొబ్బరి బొండాల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.



# ఏజెన్సీలో జీవో నం.3ని చట్టం చేయాలి



మొదటిపేజీ తరువాయి

మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీకి విచ్చలవిడిగా పెరుగుతున్న వలసలతో ఆదివాసీల భవిష్యత్తు పెను ప్రమాదంలో ఉందనే సంకేతాలు కనబడుతున్నాయి. మైదాన ప్రాంతం నుంచి పెరుగుతున్న వలసలతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సహజ వనరుల దోపిడి పెరిగింది. చెట్టు, పుట్ట, మన్ను, ఆకు, అలములు మైదాన ప్రాంత వలసదారులతో ఏజెన్సీ ప్రాంతంలో పచ్చని పుడమితల్లి తన రూపే కోల్పోయింది. ఈ క్రమంలో ఏజెన్సీలో స్వయం పాలనకు ఉద్యమించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ పిలుపు ఇచ్చినట్లు ఏఎస్పీ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు, ఏటిఏ అధ్యక్షులు కల్లూరి జయబాబు అన్నారు. వెంకటాపురం మండలంలో ఆదివాసీ సంక్షేమపరిషత్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలో హక్కుల అమలుకోసం గ్రామ స్థాయి ఉద్యమాలు నిర్మించాలన్నారు. ఆదివాసీ చట్టాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఏజెన్సీలో వలసలు పెరిగిపోతున్నా... ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. పెసా చట్టం అమలు కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించాలన్నారు.

రాజ్యాధికారం కోసం కొత్త జిల్లా, మండల, గ్రామ కమిటీలు వేయాలని తీర్మానించారు. ములుగు జిల్లా పాత కన్వీనర్ కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త నాయకులకు బాధ్యతలు ఇవ్వాలని తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర నాయకత్వం నిర్ణయానికి కట్టుబడి వుండాలని ప్రతి కార్యకర్తకు తెలియచేసారు. ఆదివాసీ సంక్షేమపరిషత్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవో నం 3 చట్టం కోసం ఉద్యమ కార్యాచరణ శ్రీకారం చుట్టమని తెలిపారు. అందులో భాగంగా ములుగు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా తాటి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలెబోయిన కృష్ణారావు ను ఎన్నుకున్నారు. ఆదివాసీ చట్టాల అమలుకు ఉద్యమించాలని ఏఎస్పీ ,ఏటిఏ రాష్ట్ర నాయకులు సూచించారు.

మా ప్రాంతంలో మా ఉద్యోగాలే వంద శాతం మాకే దక్కాలి.

కల్లూరి జయబాబు,

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ.



ఏజెన్సీలో జీవో నం 3 ని చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మా ప్రాంతంలో మా ఉద్యోగాలు మాకే దక్కాలి. ఏజెన్సీలో టిఏసీ ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మా ప్రాంతంలోకి వలస వచ్చి మా హక్కులు లాక్కోవడం దారుణం. ఇప్పుడు ఇప్పుడే విద్య, ఉద్యోగాల వైపు అడుగులు వేస్తున్న ఆదివాసీ జాతికి అడ్డు పడ్డ విధానం అత్యంత క్రూరమైన చర్య. ఇప్పటికీ అయిన గిరిజన ఎంపీ ఎమ్మెల్యే లు జీవో నం3 చట్టం చేసే విధంగా ప్రభుత్వంతో కొట్లాడలని కోరుతున్నాం. జాతి అస్తిత్వాన్ని కి పాటు పడాలని వేడుకుంటున్నాం. ఏజెన్సీ భూభాగం పై సర్వ హక్కులు వున్న గవర్నర్ చొరవ తీసుకొని జీవో నం 3 ని చట్టం అయ్యే విధంగా కృషి చేయాలనీ వేడుకుంటున్నాం. ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి కి కట్టుబడి ఉద్యోగ ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

ఏజెన్సీలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం.

దాట్ల. నాగేశ్వర రావు.

ఆదివాసీ సంక్షేమపరిషత్ జాతీయ అధ్యక్షులు.



ఏజెన్సీలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఏజెన్సీ భూభాగంలో వలసలు పెరిగి ఆదివాసీల భూములను ఆక్రమించుకుంటున్నారన్నారు. ఏజెన్సీ భూముల ఆక్రమణ పై ప్రత్యేక కమిషన్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివాసీ సంక్షేమపరిషత్ ఆదివాసీ హక్కుల అమలుకు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్ట బోతుందని పేర్కొన్నారు. మా ప్రాంతంలో అన్ని హక్కులు మావే అన్నారు. ఏజెన్సీ నుండి వలస గిరిజనేతరులు వెళ్లిపోవాలని డిమాండ్ చేసారు. 1/70 చట్టం అమలుకు గ్రామ స్థాయి ఉద్యమాన్ని నిర్మిస్తామని సమావేశంలో నాయకులకు దిశ నిర్దేశం చేసారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు.

ఈశాల సురేష్,

ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు.

సాయం కామరాజు, జాయింట్ సెక్రటరీ

ఆదివాసీల కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్న ఆదివాసీ సంక్షేమపరిషత్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని ఏ ఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయం కామరాజు, జాయింట్ సెక్రటరీ ఈశాల సురేష్ అన్నారు. ఆదివాసీ సంక్షేమపరిషత్ ఉద్యమ ఫలితంగా నేడు ఉద్యోగాలు వచ్చాయన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక శంకర్ మాట్లాడుతూ జాతి అస్తిత్వం కోసం మరో శ్రీకాకుళం ఉద్యమం శ్రీకారం చేపట్టబోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమపరిషత్ జాతీయ ఉద్యక్షులు ఊకె శంకర్, రాష్ట్ర నాయకులు సోయం కామరాజు, ఆడమ్ నర్సింగరావు, ఈశాల సురేష్, విసి దొర, ఏటిఏ నాయకులు పశువుల సూర్యనారాయణ, సవలం వీరస్వామి, చిరంజీవి, భుజంగరావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, ఏటూరునాగారం, వెంకటాపురం, వాజేడు, మంగపేట, మహబూబాబాద్, భద్రాచలం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఖతం

### మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి



పరకాల ఏప్రిల్ 20 (ప్రభాత వార్త)

ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభతో రాష్ట్రంలో కాంగ్రెస్ పని ఖతం కాకతప్పదని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి జోస్యం చెప్పారు.ఆదివారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామాల్లో తిరగడానికి జంకుతున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బండి సారంగపాణి సవాల్ విసిరారు. 15 నెలల రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి విధ్వంసానికి గురైందని ధ్వజమెత్తారు. ఐదేళ్ళ తన పదవీ కాలంలో పరకాల అసెంబ్లీ నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపారని అన్నారు. నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి రోడ్ల విస్తరణ, చెరువుల మరమ్మత్తు, వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేడ్ మార్కెట్ ,సాగు, తాగు నీళ్ళు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయి, సంక్షేమ పథకాల కోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ సుభిక్షంగా అభివృద్ధిలో ఉన్నదని, అటువంటి తెలంగాణను కాంగ్రెస్ అధోగతి పాలుజేసిందని, అందుకే ప్రజలంతా సమాయత్తమై ఈ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి పాలనను అడ్డుకోకుంటే రాష్ట్రం మరింత విధ్వంసానికి గురవుతుందని హెచ్చరించారు.

## రాజ్యాంగాన్ని అనగదొక్కే కుట్ర

### .ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్.

హసన్ పర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త.

పార్లమెంటు సాక్షి గా భారత రాజ్యాంగాన్ని అనేక తొక్కే భారీ కుట్రకు బిజెపి ప్రభుత్వం తెరతీసిందని ఏఐసీసీ కార్యదర్శి పేరుమల్ విశ్వనాథన్ తెలిపారు. జై భీమ్, జై బాపు, సంవిధాన్ యాత్రలో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో పాల్గొన్న ఆయన ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించవలసిన ఉందని గుర్తు చేశాడు. రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ యాత్రకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలు గమనించాలని కోరాడు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షి గా అవమానించిన విషయం ప్రజలు మరిచిపోరని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదని, జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాలని కోరాడు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ఆశయలకు తగ్గట్టుగానే ఇక్కడ రాష్ట్రప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నారని తెలిపాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దశాబ్దాల పాటు పరిష్కారం కానీ,బిసి కులగనన, ఎస్.సి. వర్గీకరణ బిల్లులు ఆమోదింప చేయడం సామాజిక విప్లవంగా ఆయన అభివర్ణించాడు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతుందని తెలిపాడు.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుందని దుయ్యబట్టాడు. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎఐసిసి కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు మేడిపెల్లి మదన్ గౌడ్, గొర్రె కిరణ్, నరసింహారరాములు ఎల్ఐసి వెంకన్న, అర్రెల్లి వెంకటస్వామి, కోడెల మురళి, జన్ను రవీందర్, పోతరాజు ప్రభాకర్, బాల్సకూరి శ్రీనివాస్, గోపరాజు ఉదయ్, ఆర్ అండ్ బి కుమారస్వామి, కనక స్వామి, తల్లా మధు, వీసం సురేందర్ రెడ్డి, నేదునూరి సునీల్, మడిపల్లి విజయ్ కుమార్, పెంబర్తి మాజీ సర్పంచ్ పూల కుమార్, వివిధ గ్రామాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## రోజా ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా 136వ చార్లెస్ చాప్లిన్ జయంతి ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ఏప్రిల్ 20, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్స్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో రోజా ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చార్లీ చాప్లిన్ 136 వ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ , హన్మకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతులేని కష్టాలు , తినడానికి తిండి కూడా లేనంత పేదరికం ఉన్నా , తనను తాను ఈ ప్రపంచానికి నవ్వుల నటుడిగా పరిచయం చేసుకున్న ఘనత చార్లీ చాప్లిన్ ది అన్నారు. మాటల్లేని చిత్రాల్లో తన హావభావాలతోనే నవరసాలను పండించి వీక్షకులకు ఆనందామృతాన్ని పంచాడని, ఆనందం అనుభవించేందుకు మనసు భాష వస్తే చాలని నిరూపించి ఈ ప్రపంచానికి నవ్వులరాజుగా చెరిగిపోని జ్ఞాపకమయ్యాడని అన్నారు.తాను మరణించి దాదాపు 50 ఏళ్లు అయినా నవ్వుల రారాజుగా పేరొందాడని అటువంటి చార్లీ చాప్లిన్ జయంతి ని వరంగల్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రోజా క్రియేషన్స్ సంస్థ నిర్వాహకుడు శ్యామ్ ను అభినందించారు. అనంతరం కార్యక్రమం లో తమ నృత్య ప్రదర్శనలతో అలరించిన చిన్నారులను సన్మానించారు.



## కన్నుల పండువగా ఈస్టర్ వేడుకలు

పరకాల ఏప్రిల్ 20 (ప్రభాత వార్త)

ఈస్టర్ పండుగను పురస్కరించుకుని పరకాల డివిజన్ లోని పలు చర్చిలో ఆదివారం తెల్లవారు జామున 4.30 గంటల నుంచి ఈస్టర్ వేడుకలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. గుడ్ ఫ్రైడే రోజు శిలువపై అసువులు బాసిన యేసు ప్రభువు మూడో రోజున సమాధి నుంచి భక్తులకు దర్శనమిస్తాడు. కాళ్లు, చేతులకు కొట్టిన మేకుల గాయాలను చూసి గుర్తెరిగి యేసయ్య లేచి వచ్చాడని ప్రజలు ఆనందోత్సాహాలతో ఉప్పొంగి పోతారు. త్వరలో ఈ లోకానికి వస్తా.. అప్పటి వరకు నేనున్నాని తెలియజేయండి అని వెళ్లి పోతాడు. దీనినే క్రైస్తవులు ఈస్టర్ (పునరుత్థాన పండుగ) పండుగగా జరుపుకుంటారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని పరకాల పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో వందలాది మంది భక్తులు తరలి రావడంతో చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. ఈస్టర్ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సిలువకు మహిళలు పెద్ద ఎత్తున కొవ్వొత్తులు వెలిగించి స్మరించుకున్నారు. ఆరాధన దైవం, ప్రత్యేక ప్రార్థనలతో చర్చి ప్రాంగణం హోరెత్తింది. చర్చి గురువుల భక్తి సూక్తుల మధ్య భక్తి గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో చర్చి ఫాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మహిళా ప్యాసింజర్లను మధ్యలోనే దింపిన డ్రైవర్

నడికూడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

నడికుడలో ఆర్టీసీ బస్సు ఎక్కిన నలుగురు మహిళలు ఇద్దరు పిల్లలు హనుమకొండ కు టికెట్ కొట్టిన తరువాత ఆ మహిళా పాసింజర్ లను మార్గ మధ్యలోనే దింపడం తో వారు మనస్తాపానికి గురయ్యారు.వారు మీడియాకు తెలుపుతున్న వివరాల ప్రకారం బస్సు ఎక్కాక ఆధార్ కార్డు విషయంలో




కండక్టర్ వారితో గొడవ పెట్టుకుందని మహిళా కండక్టర్ సంబందీకులు అదే బస్సులో ఉండటంతో కండక్టర్ కు సపోర్టుగా ఈ మహిళ ప్యాసింజర్లపై గొడవకు దిగారు.మార్గమధ్యలోనే బస్సు డ్రైవర్ బస్సు అపి వారికి దింపడం జరిగిందని తెలిపారు. మార్గ మధ్యలో వారిని దింపడంతో రాత్రి సమయం లో ఎటు తోచని పరిస్థితిలో అక్కడే వారి బంధువుల ఇంటికి వెళ్లినట్టు తెలిపారు. బస్ కండక్టర్, డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మహిళా ప్యాసింజర్ లు అధికారులను మీడియా ద్వారా కోరారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

పరకాల ఏప్రిల్ 20 (ప్రభాత వార్త)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు 75వ జన్మదినం వేడుకలను టీడీపీ నాయకులు అదివారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పరకాల నియోజకవర్గ బాద్యుడు కందుకూరి నరేష్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బాద్యుడు నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఒక్క గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటివి నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ



అవకాశాలు కల్పించాడని కొనియాడారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కొనియాడారు, చంద్రబాబు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, తెలుగుయువత, చీదురాల రామన్న, కొత్తపల్లి శంకర్, బోయిని రాజశేఖర్,రేవూరి వెంకట్ రెడ్డి, నాయకులు,దాసరి మల్లేశం, మహిళా నాయకురాలు మెహరాజ్ బేగం,ఐలమ్మ, సాదు లక్ష్మి ,నాగవెల్లి సరోత్తం, సాయిని మొగిలి, ఎన్టీఆర్ అభిమానులుపాల్గోన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగినప్పుడు నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలి

### వరంగల్ జిల్లా కోర్ట్ రెండవ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం

ఏప్రిల్ 20. ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

హనుమకొండ అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలలో ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం (తేదీ 20042025) నాడు వరంగల్ జిల్లా కోర్ట్ రెండో తరగతి మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ లో విధి నిర్వహణలో మరణించినటువంటి వారిని స్మరిస్తూ నివాళులు అర్పించి, అగ్నిప్రమాదం జరిగినప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రజల ప్రాణ ,ఆస్తి నష్టం జారకుండా చూసుకోవాలని తమ అమూల్యమైన సందేశాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ అగ్నిమాపక కేంద్రాధికారి ఎల్.దయాకర్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మణ్ బాబు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని నల్లగుంట గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు కాంతల విజయ తిరుపతి రెడ్డి కుమార్తె శ్రీజ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోరిక అర్జి నాయక్, మాజీ ఎంపీటీసీ జనగం రవి, మండల యువజన అధ్యక్షులు రమేష్, నర్సయ్య, కృష్ణారెడ్డి, ప్రదీప్ రావు, ఖాజా పాషా, రఘు, చంద్రబాబు, భోజరావు, రామకృష్ణ, శ్రీరామ్, రామ్ నర్సయ్య, రాఖి, శరత్, కిషోర్ పాల్గొన్నారు

## ఆనాటి గురువులతో పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ప్రభాతవార్త.ఖిలావరంగల్ , ఏప్రిల్ 20 :*



చిన్ననాటి స్నేహితులు... 20 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు అలైబలై చేసుకొని ఆప్యాయంగా పలకరించుకు న్నారు. చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. నగరంలోని రంగశాయిపేట శారదా విద్యా నిలయం హై స్కూల్ 20042005 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కొమ్మినేని భూపాల్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ మీ అందరికీ మా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థు లంతా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదలక్ష్మి ఉపాధ్యాయులు వంచనగిరి వెంకటేశ్వర్లు, కిషన్ ప్రసాద్, నాగభూషణం, పంచకం నర్సయ్య, సంధ్యారాణి, పూర్వ విద్యార్థులు ఎండి జుబేర్, పి అవినాష్, ఆరిఫ్, రాజు, దినేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, మమత, దీపిక, అనూష, రమాదేవి, సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

*నడికూడ, ఏప్రిల్ 20,ప్రభాతవార్త*

కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న, పరకాలలో ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న నడికుడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు,మాజీ సర్పంచ్ బొట్ల రవిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరడం జరిగింది.ఆయన వెంట మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

*ఏప్రిల్ 20, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

హైదరాబాద్ కు చెందిన డాక్టర్ రామ్ షా దిశివీ జంక్షన్ లో ఆటో ఎక్కి చౌరస్తా లో దిగిన క్రమంలో ఆటో లో తన హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయి



వెళ్లిపోయింది. అనంతరం ఆ హ్యాండ్ బ్యాగును చూసిన ఆటో డ్రైవర్ జానీ పాషా హనుమకొండ పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడంతో బ్యాగులో ఉన్న అడ్రస్ ద్వారా సంబంధిత వ్యక్తి డాక్టర్ రామ్ షాకి తెలిపి హన్మకొండ పోలీస్ స్టేషన్లో సిఐ సతీష్ సమక్షంలో తనకు దొరికిన బ్యాగును డాక్టర్ రామ్ షా కు అప్పజెప్పడం జరిగింది. ఆ బ్యాగులో 15000 నగదు ఉన్నట్టు ఆమె తెలిపింది. మరిచి పోయిన హ్యాండ్ బ్యాగ్ ను తిరిగి తనకి అప్పగించడంతో ఆటో డ్రైవర్ నిజాయితీని రామ్ షా తో పాటు పోలీస్ సిఐ సతీష్ కొనియాడారు.

## ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ ను మార్యదపూర్వకంగా కలిసిన నాయిని

*ఏప్రిల్ 20, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

హన్మకొండ జై బాపు జై భీం జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాల్లో



పాల్గొనడం కోసం హన్మకొండ లోని హోటల్ హరితాకు వచ్చిన మాజీ ఎం.పి.. ఏఐసిసి కార్యదర్శి !! తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు మరియు ఈ.వి. శ్రీనివాస్ రావు లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మరియు తాజా రాజకీయ స్థితిగతులపై చర్చించారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతంగా ఉంటాం

### ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్

*ఏప్రిల్ 20, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతంగా ఉంటామని ఏఐసిసి కార్యదర్శి !! తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం హరిత హోటల్ లో యోగ కార్యక్రమం నిర్వహించిన తర్వాత ఏఐసిసి కార్యదర్శి !! తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్, వరంగల్ ఎం.పి. కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు ఉమ్మడి జిల్లా ఆదివాసి కాంగ్రెస్ "బునియాడి కార్యకర్తలు తో కలిసి హరిత హోటల్ నుండి హన్మకొండ పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం హన్మకొండ పబ్లిక్ గార్డెన్లో చీపుర్లు చేతబట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు. ఆ తర్వాత పబ్లిక్ గార్డెన్స్లో షటిల్ ఆడుతో సేద తీరారు.



## మాజీ జెడ్పీటీసీనీ పరామర్శించిన ధర్మారెడ్డి

*పరకాల ఏప్రిల్ 20 (ప్రభాత వార్త)*

కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు పరకాలలో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పరకాల మాజీ జెడ్పిటిసి సిలివేరు



మొగిలిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మొగిలి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## న్యాయ సేవ పత్రం అందుకున్న దీకొండ

*హసన్ పర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త.*

వివిధ సమూహాల మధ్య, కుటుంబాల మధ్య, వ్యక్తుల మధ్య తలెత్తే సమస్యలను పరిష్కరించే మార్గంలో మధ్యవర్తిత్వం ఎంతో



ఉపయోగపడుతుందని దృక్పథంతో న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని, అర్హత పత్రాన్ని అందుకున్న 66వ డివిజన్ హసన్ పర్తి వాసి దీకొండ బిక్షపతి. హనుమకొండ జిల్లా న్యాయ అధికారి రమేష్ బాబు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సమితి పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రజల మధ్య తలెత్తే చిన్న చిన్న సమస్యలను న్యాయస్థాన పరిధి దాటకుండా ఎలా పరిష్కరించాలో ఈ మూడు రోజుల సదస్సులో నేర్చుకోవడం జరిగిందని తెలుపుతూ ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశాడు.

## బిజెపి నాయకులు ఖబర్దార్:

### మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప

*భీమదేవరపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

మంత్రి పొన్నంపై బురద జరిగితే బిజెపి నాయకులు ఖబర్దార్ అని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు స్వరూప హెచ్చరించారు. ఆదివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కోసం కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తుంటే ఓర్వలేక మంత్రి కాన్వాయిని అడ్డుకుంటామని అనడం హాస్యాస్పదమని అన్నారు.



జాతీయ రహదారి విస్తరణ పనులు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో పనులు జరుగుతాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన బిజెపి ఎంపీలు రాష్ట్ర అభివృద్ధి కోసం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మండల బిజెపి పార్టీ నాయకులు మంత్రి పొన్నం పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు

## రైతులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఐనవోలు,ప్రభాతవా

రైతు సంక్షేమానికి పాటుపడుతూ వారు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రె స్ ప్రభుత్వం రైతులకు అండగా ని లుస్తుందని మాజీ ఉప ముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆ దివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఐకెపి ద్వారా జల చైతన్య గ్రామైక్య సంఘంతో పాటు గర్నపెల్లి గ్రామంలో నందనం ఎఫ్ఎ స్ సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి,తె లంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు.అ నంతరం వెంకటాపురంలో రూ.35 లక్షలతో పాటు గర్న పెల్లి గ్రామంలో రూ. 70 లక్షలతో నిర్మించిన సిసి రో డ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ దే శంలో ఎక్కడా లేని విధంగా సన్నా లకు బోనస్ ఇస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు.కల్లానికి వచ్చిన ప్రతీ గింజను జాగ్ర త్తగా చూసుకునే బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని అ న్నారు.సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.25 లక్షల మంది రైతులకు ఒక ఏడా దిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా,500బోనస్ అంది స్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.వాతా వరణ పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అం దుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచిం చారు.తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతు లను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నాయాని ఆరోపించారు.బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రా లలో ఎందుకు సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు.రైతు సంక్షేమనికి ప్రభుత్వం కృషి చేస్తుం టే బిజెపి అడ్డు పుల్లలు వేయకుండా సహకరించాలని హితవు ప లికారు.వెంకటపురం కి రూ.50 లక్షల సిసి రోడ్లకు త్వరలోనే మం జూరు ఇస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ నిధులతో మహిళా భవన నిర్మాణం,ఎస్సీ కాలనీ రోడ్డు,బోర్ వెల్ ను వీలైనంత తొందరలో ఏ ర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడిశ్రీనివాస్,ఎంపీఓ రఘుపతి రెడ్డి, ఏవో సునీల్ కుమార్,సెర్ప్ ఏపీఎం శ్రీనివాస్,మాజీ ఎంపిపి కట్టా మనో జ్ రెడ్డి,జఫర్గడ్ పీఏసీ ఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్రావు, సొసైటీ డైరెక్టర్లు,సెర్ప్ సీసీ ఎయ్యు, సొసైటీ సీఈవో సంపత్, మ హిళా సంఘాల ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



## మట్టిని తోడేస్తున్నారు..


### రెచ్చిపోతున్న మట్టి మాఫియా

### పట్టపగలే అక్రమంగా తవ్వకాలు

### చోద్యం చూస్తున్న అధికారులు

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల మండలంలో పలు గ్రామాల్లో మట్టి మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా రెచ్చిపోతోంది. రెవెన్యూ అధికారుల అండదండలతో ? మట్టి మాఫియా రెచ్చిపోయి అక్రమార్కులు తమ అక్రమ మట్టి దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా యథేచ్ఛగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చటంలో అటు మైనింగ్, ఇటు రెవెన్యూ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామ శివారులోని వంకాయ కుంట నుంచి సమీపంలో ని నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పేరిట మట్టిని జేసీబీల సహాయంతో తవ్వుతున్నారు. ట్రక్ లతో వెల్లంపల్లి గ్రామ శివారు ఎర్రగట్టుగుట్ట పరకాల రహదారి నిర్మాణానికి లక్షలాది రూపాయలు విలువచేసే మట్టిని ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్నారు. ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజులను అదునుగా చేసుకొని రెచ్చిపోతున్నారు. అడ్డుకోవాల్సిన రెవెన్యూ శాఖ, మైనింగ్ అధికారులు మట్టి మాఫియాతో కుమ్మక్కై అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..! ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నా.. మట్టి తరలింపునకు రెవెన్యూ లేదా మైనింగ్ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉన్నా ఖాతరు చేయడం లేదు.మట్టి తవ్వకాలతో ప్రమాదకరంగా చెరువు భవితవ్యం..మట్టి మాఫియా చెరువులు, కుంటలలో మట్టిని తోడస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. చెరువులు, కుంటల రూపురేఖలు మారిపోతున్నాయి. అంతే కాకుండా వర్షాకాలంలో చెరువుల లో నీరు నిల్వ చేసే పరిమాణం పెరిగి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం సైతం లేకపోలేదు. దీనివల్ల భారీ నష్టం జరిగే అవకాశం ఉందని, వెంటనే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి మట్టి అక్రమ రవాణాను అరికట్టి అనుమతులు లేకుండా తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకున్న నాయకులు...పరకాల మండలం వెల్లంపల్లిగ్రామ శివారు వంకాయ కుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కొంతమంది స్వార్థపరులు వారి స్వలాభం కోసం ఎటువంటి అనుమతులు లేకుండా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకోకుండా, స్థానిక తహసిల్దార్ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్నారన్నారు. కాంట్రాక్టర్ 4 లైన్ల రోడ్డు నిర్మాణం పేరు చెప్పుకొని పరకాల మండలం వెల్లంపల్లి శివారు వంకాయ కుంటలో అక్రమంగా అమ్ముకుంటున్నారని,కోట్ల రూపాయల వ్యాపారం చేసుకుంటూ ఎటువంటి పర్మిషన్ లేకుండా మట్టి తవ్వకాలపై సంబంధిత అధికారులు స్పందించాలన్నారు.ఈ అక్రమాలపై ఎమ్మార్వో తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.






## దేశానికి రాజ్యాంగమే శ్రీరామరక్ష

### బీజేపీకి రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి లేదు

### కెసిఆర్ రాష్ట్రాన్ని లూటీ చేసిండు

### అంబేద్కర్ విధానాలకు అనుగుణంగా ప్రజా పాల

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 20( ప్రభాత వార్త)*

దేశ ప్రజలకు రాజ్యాంగమే శ్రీరామరక్ష అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని అదివారం పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులు, ప్రజలతో కలిసి గ్రామంలో గాంధీజీ అంబేద్కర్ ఫోటోలతో ర్యాలీ నిర్వహించారు. అనంత రం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణకు ప్రజలంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలు వారి స్ఫూర్తిని చాటి చెప్పాల్సి న అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీకి రాజ్యాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. రాజ్యా ంగ రక్షణ కోసం ఎఐసిసి అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పోరాడుతుంటే కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేలా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై కేసులు పెట్టి వేధిస్తుందని ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గత పాలనలో కెసిఆర్ కట్టిన ప్రాజెక్టులు కూలిపోవడమే కాకుండా నిధులన్నీ నీటి పాలు అయ్యాయని కేసీఆర్ పాలనపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో తన గెలుపు కోసం ప్రజలు ఎంతో కృషి చేశారని అన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాటం

### ఏప్రిల్ 27న జిల్లా సదస్సు

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### కార్మిక సంఘాల సమావేశం తీర్మానం

*ఏప్రిల్ 20, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తుందని ఆ విధానాలపై పోరాటం చేయాలని కార్మిక సంఘాల జిల్లా సమావేశం తీర్మానించింది. ఆదివారం రామనగర్ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అధ్యక్షతన జాతీయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జక్కుల రాజు గౌడ్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు నున్న అప్పారావు, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్. ఎస్. రావు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్యాంసుందర్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు మైముదా లు మాట్లాడుతూ కార్మికులు 100 సంవత్సరాల క్రితం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను చట్టం చేసి అమల్లోకి తీసుకువచ్చేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధం అయిందని దీనికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలను అనిచి వేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తుందని వారు విమర్శించారు. 2025 26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసింది, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి, సామాన్యులపై బారాలు మోపి కార్పొరేట్ గుత్తా సంస్థలకు పెట్టుబడుదారులకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ప్రకటించింది అన్నారు.ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షనా రహితంగా అమలు చేస్తుందనీ, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుకకు తిప్పి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షి ంచుకునేందుకు, కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని, దానిని జయప్రదం చేయడం కోసం ఈనెల 27వ తేదీన కాకతీయ యూనివర్సిటీలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, కార్మిక సంఘాల నాయకులు పుల్ల అశోక్,ఎన్ రజిత, గుంటి రాజేందర్, ఆర్ కుమార్, మంద మల్లేశం, డి. భానునాయక్, ఆర్. దుర్గాప్రసాద్, ఏ. మల్లయ్య ఆర్ వంశీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చక్కెరతోగుప్రాజెక్టుపనులు ఇప్పట్లో అయ్యేనా,,,?!!

**మల్లగులాలు పడుతున్న పనులు రైతులనిరుత్సాహమే**

**అధికారులు వెనుకడుగు, కాకతీయులు నిర్మించిన**

**ఈప్రాజెక్టు పై నీర్లక్షమొందుకో?**

**సాగునీరులేక ఎండిపోతున్న పోలాలు.**

*తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్*



రైతులకు సాగునీళ్లకోసం కాకతీయ రాజులు నిర్మించిన చక్కెరతోగుప్రాజెక్టు పనులు ఇప్పట్లో అయ్యేనా? అని ప్రశ్నిస్తున్నారు.మండలంలోని బయ్యక్కపేట సమీపంలో ప్రవహిస్తున్న చక్కెరతోగు ప్రాజెక్టు తూము,మత్తడి పాడై నీళ్లన్నీ వృధాగా పోతున్నాయి. పోలాలకు నీళ్లురాక సాగుకోల్పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది ఎకరాలు నీళ్లులేక ఎండిపోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గుట్టల్లలో ఉన్నటువంటి ప్రాజెక్టు పైచిన్నచూపెందుకని అంటున్నారు. రైతులలో ఐఖ్యతలేక కాలువల నిర్మాణంపై మల్లగులాలు పడుతున్నారు. దీంతో అధికారులు పనులుచేపట్టలేక వెనుకడుగు వేస్తున్నారనీ తెలసింది. గడసిన 50 ఏండ్లకాలంగా తూము, మత్తడి మరమ్మత్తు చేయలేదు .ఇప్పటికైన అధికాసరులు చొరవతీసుకోని పనులు చేపట్టాలని కోరుతున్నారు. పంటలు సాగుకోల్పోయి గ్రామం అంతా అనేక కుటుంబాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయని అంటున్నారు. సాగునీటి శాఖ అధికారులు చెప్పినట్లు గ్రామపెద్దలు శ్రద్ధచూపినట్లయితే పనులుసవ్యంగా సాగుతాయి. నిదులు ప్రభుత్వం మంజూరిచేసినా పనులు చేయించేది అధికారులు అయినందున ఊరిబాగుకోసమె అధికారులు చెప్పేది

## విద్యార్థులకు ఆదర్శం మనోజ్ రెడ్డి

**పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్.**

*గోవిందరావు పేట ప్రభాతవార్త.*

పస్రా గ్రామానికి చెందిన గ్రూప్ 1 కు ఎంపికైనఅభ్యర్థి ఏనుగు మనోజ్ రెడ్డి, వారి తల్లిదండ్రులు రవీందర్ రెడ్డి వాసవిలను,పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ ఆద్వర్యంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస్ ఉపాధ్యాయబృందం సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా.. ఓ.ఎస్.ఏ. అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ, పస్రాగ్రామంలో నేరుగా గ్రూప్ (1 )ఉద్యోగాన్ని సాధించిన ఎకైక వ్యక్తి మనోజ్ రెడ్డి అని, పట్టుదలతో.. ఓర్పు తో కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగం సంపాదించడం, పసర గ్రామ ప్రజలకు గర్వకారణం, విద్యార్థులకు ఆదర్శమని అభినందించారు. ఈ కార్యక్రమంలో, బొబ్బ క్రాంతి, రెడ్డి వాసుదేవ రెడ్డి, మద్దినేని రామరాజు, కొమురపాలెం సోమేశ్వర్ రావు, జ్యోతి, భూక్య సక్రనాయక్, నరేందర్, రవి కుల శేఖర్, చంద్రారెడ్డి, టి సమ్మయ్య, టి రాజయ్య గుల్యాల నర్సి రెడ్డి,కర్ర సాంబశివరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, గొంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## పట్టింపులేని పంచాయతీ కార్యదర్శి

**గ్రామపంచాయతీ కార్యాలయంలోనే ఖాళీ బీరు సీసాలు**

**కుప్పలు తెప్పలుగా పడి ఉన్న ఖాళీ బీరు సీసాలు**

**గ్రామ పంచాయతీ కార్యదర్శి పై చర్యకు డిమాండ్**

*ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :*




ములుగు మండలంలోని కాసిందే పేట గ్రామపంచాయతీ లో ఖాళీ బీరు సీసాలు కుప్పలు తిప్పలుగా పడి ఉండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి మూల కేంద్రమైన గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలోనే ఖాళీ బీరు సీసాలు ఉండడం పట్ల గ్రామానికి చెందిన కొంతమంది పంచాయతీ కార్యదర్శి వ్యవహారం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీతో పాటు గ్రామ అభివృద్ధిని పట్టించుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శి నిరక్ష ్యంగా ఉండడానికి కాళీ బీరు సీసాలు నిదర్శనమని ప



లువురు పేర్కొంటున్నారు. పవిత్రమైన పంచాయతీ కార్యాలయం ఆవరణలో కాళీ బీరు సీసాలు కుప్పలు తెప్పలుగా పడి ఉండడాన్ని బట్టి చూస్తే కార్యాలయంలో గాని, కార్యాలయ ఆవరణలో గాని పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది లేక మరెవరైనా కొంతమంది కలిసి మద్యం సేవిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు ఆవరణను పరిశుభ్రంగా ఉంచాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ఇలాంటి దుస్థితి నెలకొంది. గ్రామంలో పారిశుధ్య ంతోపాటు, గ్రామ అభివృద్ధి పట్ల పంచాయతీ కార్యదర్శి నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనం గా కనిపిస్తుందని తెలుస్తుంది. నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కాల్పులమోతతో దద్దరిల్లిన దండకారణ్యం,,,,!!

**అటు మావోస్టులు, ఇటు పోలీసులు,**

**చత్తీష్ గడ్ అడవుల్లో రక్తపు టేరులు,**

**కయ్యానికే కాలుదు వు తున్న కాల్పులు,**

**తెలంగాణకు పాకిన కాల్పులు ఘటన**

*తాడ్వాయిప్రభాతవార్త ఏప్రిల్ 20*



మళ్లీకా ల్పుల మోతకదిలింది. చత్తీష్ గడ్ లొ కాల్పులతో రణరంగంగా మారుతున్నది. పోలీసు బలగాలు భారీ ఎత్తున మొహరిం చాయి. ఊపిరిమెసలని నిర్బందం విదించి కాల్పులకు ధిగడం ఎవరుకూడ సహించలేక పోతున్నారు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలె కాల్పులకు కాలుదువ్వుతున్నారనె మావొయిస్టులు ఆరోపిస్తున్నారు ఇరువర్గాల మధ్యవ జరిగేకాల్పలతొ అడవుల్లొ రక్తపుటేరులు పారుతున్నాయి అమాయక ఆదివాసీలు హతమవుతున్నారనే ఆరోపనలు వస్తున్నాయి. చత్తీష్ గడ్ లొ జరిగె కాల్పలతొ దండకారణ్యం దద్దరిల్లిపోతున్నది. చత్తీష్ గడ్ రాష్టంలొ చోటుచేసుకుంటున్న కాల్పుల ఘటనతొ తెలంగాణా లోని గోదావరి వెంబటిగల ఏజెన్సీ జిల్లాలు వణికిపోతున్నాయి ఏరోజు ఏం జరుగుతుందో అగ్రనేతలు ఏమోతారో ఏపల్లెకు ఎన్ కౌంటర్ వార్త తెలుస్తుందొ ఏఊరుగొల్లు మనిరోదిస్తుందొ తెలియని భయానక వాతావరణం నెలకొందంటున్నారు ములుగుజిల్లాతొపాటు ,ఉమ్మడివరంగల్జిల్లాలు బిక్క,బిక్కమంటున్నాయి. నెలకిందట దళాలవెంటపడి కాల్పులకుదిగి ఎన్ కౌంటర్లుచేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా అగ్రనేతలపైనెగురిపెట్టి కాల్పలకు కాలు దువుతున్నారు. ఎన్ కౌంటర్లతొ దండకారణ్యం దద్దరిల్లుతుంది

# ములుగు వార్త

## కాశ్నీదేవిపేటను భూభారతి పైలట్ గ్రామంగా ఎంపిక చేయాలి

**సిపిఐ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు అంజద్ పాషా**

*ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :*




మండలంలోని కాసిందే పేట గ్రామంలో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయి. ఇంకా 70 శాతం మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలని, గ్రామాన్ని భూభారతిలో పైలెట్ గ్రామంగా తీసుకోవాలనీ సిపిఐ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజద్ పాషా అన్నారు.కాసిం దేవిపేట గ్రామంలో ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూలక్నవరం రామప్ప కాలువ కింద కుమారు 20 మంది రైతులకు 80 ఎకరాల వరకు భూమి కోల్పోతున్నారనీ కావున 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా. నష్టపరిహారం ఇవ్వాలి గ్రామంలోని చెరువులకు రంగాయ చెరువు పైప్ లైన్ ద్వారా సాగునీరు ఇవ్వాలి. జంగవోని వాగు పైన మూడు చెక్ డ్యాములు నిర్మించాలి. సాగునీరు ఇవ్వాలి రైతులకు. గ్రామంలోని లింక్ రోడ్లు నిర్మించాలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలనీభారత కమ్యూనిస్టు పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

**తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ గౌడ్**

*ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ::*



ములుగు జిల్లా స్థానిక గౌడ పారిశ్రామిక సంఘాల అధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు , నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠయోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు వృత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ స్థలాలలో తాటి చెట్లను నాటాలి అని కోరారు . నీరా తదితరాలతో కల్లుకు పూర్వవైభవాన్ని తీసుకురావాలి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నీరా ప్రాజెక్టును ప్రారంభించి ప్రజలకు ఔషధ గుణాలున్న నీరాను అందించాలి. గీత కార్మికులు సాహసోపేతమైన వృత్తిని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యానికి కల్లు, నీరాను అందించి క్యాన్సర్, కిడ్నీ, గుండె సంబంధమైన రోగాల నుండి ప్రజలను కాపాడాలి . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌడ్ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైన్ షాప్ లలో 15శాతం రిజర్వేషన్లు 25 శాతం అమలు చేయాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని కోరారు.

# ముదిరాజుల హక్కుల కోసం పాదయాత్ర

**ముదిరాజులను బి, సి, డి. నుండి బి,సి,ఏ. లో చేర్చాలి.**

**తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్.**

**ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ ల ఆత్మగౌరవ పాదయాత్ర మేడారం అమ్మవార్ల సన్నిధిలో నుంచి పాదయాత్ర మొదలుపెట్టామని, తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ అన్నారు. పాదయాత్రలో భాగంగా రెండవ రోజు పసర చౌరస్తాకు చేరుకొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి పాదయాత్ర కొనసాగించారు. అదేవిధంగా ఆదివారం నాడు గోవిందరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్, ముదిరాజ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించి,ఈ సందర్భంగా యువరాజ్, వెంకన్నలు మాట్లాడుతూ,తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జానాభాగల కులమైన ముదిరాజ్, తెనుగోళ్ళు,ముత్తరాసి అయిన ఎన్నో ఏండ్లుగా సమాజములో అన్ని రంగాలలో వెనక పడ్డామని, తెలంగాణ ప్రాంతములో 2014 ఆగష్టు నెలలో చేసిన సకుటుంబ సర్వే ప్రకారము తెలంగాణ జనాభాలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభాగా వెనుకబడిన తరగతులలో దాదాపు 10!! మొత్తము జనాభాలో 13!! నుండి 14!!గా పేర్కొనబడినది అన్నారు. ముదిరాజ్ కులంలో కొంతమంది మత్స్యవృత్తి, తోటల పెంపకం, ఇతర వృత్తులపైన కూడా జీవనము సాగిస్తున్నారని,మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికములో, దుర్భరమైన పరిస్థితులలో తమ జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్న విషయాన్ని పాదయాత్ర రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్నామని వారు అన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో “అభయహస్తం“ లో మీరు ఇచ్చిన హామీలు మా వర్గాలలో కొంత విశ్వాసాన్ని కలుగచేసినాయి. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారములోనికి వచ్చి సంత్సరం పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారము కొరకకై దృష్టి సారించవలసినదిగా కోరారు. అభయహస్తంలో పేర్కొన్న హామీ ప్రకారము ముదిరాజ్,ముత్తరాసి,/తెనుగోళ్ళు బి.సి. “డి“ నుండి బి.సి. “ఎ“ లోకి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బి.సి. “ఎ“లో మార్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బి.సి. కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీచేసినందున తెలంగాణ బిసి కమీషన్కు తగిన ఆదేశాలు జారీ చేసి పై హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చెరువు కుంటలపై, మత్స్య సంపదపై తెనుగు,ముత్తరాశి,/ముదిరాజ్, బెస్త, గంగపుత్ర మరియు గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధముగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలని,మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75!! సబ్సిడితో సంక్షేమ పథకాలు చేపట్టాలి అన్నారు. “తెలంగాన మత్స్య అభివృద్ధి బోరు“ను ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని, దానికి ఒక ముదిరాజు మాత్రమే చైర్మన్ గా నియమించాలని అన్నారు.తెలంగాణ మత్స్య అభివద్ధి కోసం తెలంగాణ మత్స్య కో ఆపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు, జరిపి చైర్మన్ పాలక మండలిని నియమించాలని అన్నారు.50 సంవత్సరములు నిండిన చేనేత కార్మికులకు, గౌడ కులస్థులకు ఇచ్చినట్టుగానే ముదిరాజ్ మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని, ఈ సందర్భంగా అన్నారు.విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న కారణముగా ముదిరాజుల కోసం ప్రభుత్వము ప్రత్యేక గురకుల పాఠశాలలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100!! మత్స్యకారులకు చేరే విధముగా పంపిణీ చేపట్టాలి చేపట్టాలని, లేదా దానికి సమానమైన నగదును సొసైటీలకు అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేగుల జంపయ్య, పులిగుజ్జు సురేష్, ఒద్దుల మల్లయ్య, గోనెల యాదయ్య, బండి సదయ్య, బండి ఐలయ్య, రేగుల లక్ష్మయ్య, బాష బోయిన నాగరాజు, బండి వేణు, బండి స్వామి, ఒద్దుల వీరేందర్, మారబోయిన రవీందర్,కంకణాల నరసయ్య, పిట్టల భద్రయ్య, నేరేటి కుమారస్వామి, యాకయ్య, సతీషు, మల్లేష్, మోటం సాంబయ్య, కక్కు సుమన్, అంకం స్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## మొక్కజొన్న రైతులను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ పరామర్శించాలి

*మంగపేట ఏప్రిల్20, ప్రభాత వార్త*



అమాయకపు ఆదివాసి గిరిజన రైతుల ఆర్తనాదాలు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు వినపడతలేదా అని జాతీయ ఎస్టీ కమిషన్ వచ్చిన రాష్ట్ర కమిషన్ రాదా అనిరాజమల్ల సుకుమార్ తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా మాజీ సభ్యులు అన్నారు.70 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన రైతులు నష్టపోతే కమిషన్ కు తెలియకపోవటం అత్యంత బాధాకరం అన్నారు.వాజేడు వెంకటాపురం మండలాలలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో సర్వం కోల్పోయి ఆర్గనైజర్ ఆగడాలకు బలీపశువులుగా మారిన గిరిజన రైతుల బ్రతుకు పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ అండగా ఉండవలసిన అవసరం ఉందని ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని నట్టేట ముంచిన దళారులను కఠినంగా శిక్షి ంచే విధంగా తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా మొక్కజొన్న విత్తన ఉత్పత్తి ఆర్గనైజర్ల దందాపై గత 70 రోజులుగా అమాయకపు ఆదివాసి రైతులు పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని సాక్షాత్తు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు 5వ తారీఖు నాడు రైతులను పరామర్శించి చర్యలు తీసుకుంటానాని వారికి భరోసా ఇచ్చినారు . వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయి చనిపోయిన చంద్రరావు మధు కుటుంబాలను తక్షణమే పరామర్శించి వారికి కమిషన్ ద్వారా భరోసా కల్పించవలసిన అవసరం ఉందని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ వెంకటాపురం వాజేడు మండలాల గిరిజన రైతులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా కమిషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలని సుకుమార్ కోరారు.

## జెఈఈ మెయిన్స్‌లో చత్తాచాటిన గిరిజన ఆణిముత్యం జాషువా

*గార్ల, ఏప్రిల్20 ప్రభాతవార్త:*



ప్రభుత్వం విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆల్ఇండియా 1882వ ర్యాంకుతో మెరిసి సత్తాచాటిన మండల గిరిజన ఆణిముత్యం. మండల పరిధి పుల్లూరు గ్రామపంచాయితీ సూర్యతండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ కృష్ణ శాంతబాయి దంపతుల కుమారుడు పాల్ జాషువా ఖమ్మం పట్టణంలోని కృష్ణవేణి కళాశాలలో ఇంటర్‌మీడియెట్ చదువుతు కష్టపడి జెఈఈ మెయిన్స్‌లో ఆల్ఇండియాలో 1882వ ర్యాంకు సాధించాడు. తల్లిదండ్రులు, కళాశాల అద్యాపకుల ప్రోత్సాహంతో ర్యాంకు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్‌లో ఇదేవిధంగా కష్టపడి చదివి సివిల్ సర్వీస్ కొట్టాలని లక్ష్యంగా ఉందని చిన్నారి జాషువా తెలిపారు. తమ కుమారుడు జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించినందుకు గర్వంగా ఉందని, ప్రతిఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని తల్లిదండ్రులు కోరారు.

## అక్రమ ఇసుక తరలింపుపై చర్యలు చేపట్టాలి

*గార్ల, ఏప్రిల్20 ప్రభాతవార్త:*

అక్రమంగా తరలింపుకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్ ఒకప్రకటనలో హనుమకొండలోని ప్రాంతీయ కార్యాలయ విజిలెన్స్ అండ్ ఫోర్స్‌మెంట్ అధికారిని కోరారు. మండల పరిధి ముల్కనూరు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది శనివారం పట్టుకొని స్వాదీన పరుచుకోవడం జరిగిందని పెర్కొన్నారు. ఇట్టి పట్టుబడిన ఇసుకట్రాక్టర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గాని, తహశీల్దార్ కార్యాలయంలో గాని సీజ్ చేయబడలేదని, పట్టుబడిన అట్టి ఇసుక ట్రాక్టర్ ఎక్కడ ఉంచారని ఎట్టి సమాచారం లేదని తహశీల్దార్ కృష్ణవేణిని చరవాణి ద్వారా ప్రయత్నిస్తే స్పందించలేదని, ఇట్టి విషయమై తగు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని అధికారిని వినతిలో ఆయన కోరారు.

## ట్రైనింగ్ సర్టిఫికెట్ అందుకున్న గిన్నారపు

*గార్ల, ఏప్రిల్20 ప్రభాతవార్త:*



హనుమకొండలో మూడు రోజుల పాటు జరిగిన లీగల్ సెల్అథారిటి(మీడియేషన్) ఉమ్మడి వరంగల్ జిల్లాల ట్రైనింగ్ ప్రొగ్రాం ముగింపు సందర్భంగా మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నందుకు గాను మహబూబాబాద్ జిల్లా లీగల్ సెల్ అథారిటి సభ్యుడు గిన్నారపు మురళి తారక రామారావు ఆదివారం రాష్ట్రలీగల్ సెల్ అథారిటి రాష్ట్ర జనరల్ సెక్రటరీ జస్టిస్ పంచాక్షరి చేతుల మీదుగా ట్రైనింగ్ సర్టిఫికెట్ అందుకున్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంతాపం

*నడిగూడెం, ఏప్రిల్ 20,(ప్రభాతవార్త)*

మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ వార్డ్ సభ్యురాలు వేపూరి చిట్టెమ్మ మృతి బాధాకరమని కోదాడ టౌన్ ఉపాధ్యక్షుడు వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిట్టెమ్మ చిత్రపటానికి ఆదివారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ వార్డ్ సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలుగా మండల మహిళా అధ్యక్షురాలుగా క్రమశిక్షణ కార్యకర్తగా నీతి నిజాయితీగా పార్టీ బలోపేతం కోసం అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి గ్రామంలో మండల లో పార్టీ జెండాను వదలకుండా చివరి శ్వాస వరకు పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు .చిట్టెమ్మ ఆత్మ శాంతి చేకూరాలని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుడిబండ నాగిరెడ్డి సుందరి వెంకటేశ్వర్లు రమేష్ కుటుంబ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మండల ఉపాధ్యక్షుల దున్న శ్రీనివాస్ రాములు సుహాసిని తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజా సూర్య

*మంగపేట ఏప్రిల్20, ప్రభాత వార్త.*

మంగపేట మండలంలోని దోమేడ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తోలెం ప్రసాద్, సునీత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజా సూర్య ఆశీ ర్వదించారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

నర్మెట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :




యేసు చూపిన మార్గం ఆచరణీయమని స్థానిక సంఘ కాపరి పాస్టర్ సాగ దేవదానం అన్నారు ఈస్టర్ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శాంతి యాత్ర లో పాల్గొన్న ఆయన చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు ఈస్టర్ పండుగ ప్రపంచ క్రైస్తవులందరూ ఎంతో సంతోషంగా జరుపుకునేదని సిలువ వేయబడిన ఏసుప్రభు మరణించిన మూడవరోజు లేచిన సందర్భంగా ఈ పండగను నిర్వహించుకుంటామని తెలిపారు ప్రజలందరూ శాంతి సుఖాలతో సుఖసంతోషాలతో గడపాలని ప్రార్థనలు చేశారు ఇట్టి కార్యక్రమంలో పాత్రమ్మ పద్మ, ఏనుగుల రాజు, మంచు శోభన్‌బాబు, కొలెపాక స్వామి, గాదె రాసామల్, మారపాక సంజీవులు, జయ జెస్సికా, ఏనుగుల దాసు, మాచర్ల రవి, కొంపెల్లిసురేష్, ఏనుగుల ఉదయ్, గద్దం సురేష్, గోల్కొండ రజనీకాంత్, అనిల్, శశిర, శశికాంత్, నవీన్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలపై హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెండ్

తరిగొప్పుల, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :

ఒక వివాదంలో డబ్బులు డిమాండ్ చేసిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తున్నట్లు వరంగల్ పోలీసు కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన అత్తకోడళ్లు ఎదునూరి లచ్చవ్వ, ఎదునూరి మంజుల నల్లానీళ్ల విషయంలో ఈనెల 15వ తేదిన గొడవపడ్డారు. ఈ గొడవలో ఎదునూరి లచ్చవ్వ తలకు గాయాలయ్యాయి. దీంతో లచ్చవ్వ తన చిన్న కోడలు ఎదునూరి మంజుల, ఆమె కుమారుడు ఎదునూరి నాగరాజులపై స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో నాగరాజు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఈ విషయం తెలిపాడు. సదరు వ్యక్తి కానిస్టేబుల్ సునావత్ రాజు ఎదునూరి నాగరాజును డబ్బులు డిమాండ్ చేసిన సంబాషణను పోలీస్ కమీషనర్కు పంపించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో విచారణ చేపట్టిన సీపీ డబ్బులు డిమాండ్ చేసినట్లు తేలడంతో హెడ్ కానిస్టేబుల్ గుగులోతు బాలోజీ, సునావత్ రాజులను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ కెవి రామానుజాచార్యులు**

నర్మెట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :

అకాల వర్షాలు కురుస్తున్నందున రైతుల అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వెంట వెంటనే కాంటా అయిన ధాన్యంను రైస్ మిల్లులకు తరలించాలని తహసీల్దార్ కేవీ రామానుజాచార్యులు తెలిపారు. శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కేంద్రాలలోని తడిసిన ధాన్యాన్ని ఆదివారం పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. టర్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.. ఆయన వెంట ఏవో మనోహితు విక్రమ్ రావు, ఎంఆర్ఐ సిగసారపు సాయిబాబా, ఏఈవో భూక్య, అనిత, రైతులు తదితరులు ఉన్నారు



# వినూత్న కార్యక్రమాలతో బడిబాట ర్యాలీ

రఘునాథపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :

మండలంలోని ఖిలాషాపురం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఆలేటి యాదవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో ర్యాలీగా బయలుదేరి మధ్య మధ్యలో స్కూల్లో జరిగే ప్రోగ్రాం చదువుకు సంబంధించిన అంశాలను కొలతలు, ఆకారాలు, గుణింతాలు, పద్యాలు, తెలుగు సంవత్సరాల పేర్లు అవలీలగా చెప్పడం, సమాజంలోఉన్న డాక్టర్, పోలీసు, రైతు, ఉపాధ్యాయులు మొదలైన అంశాలను పిల్లలతో చెప్పించారు. ప్రైవేట్ బడివద్దు సర్కార్ బడి ముద్దు ఎక్కడికో ఎందుకు ఎంపీపీఎస్ ఖిలాషాపురం ఉండగా.. మన ఊరు మనబడి మనమే కాపాడుకుందాం సర్కార్ బడిపిల్లలు




సత్తకల్గిన పిడుగులు ప్రభుత్వవిద్య ఉచిత విద్యమొదలైన నినాదాలు చెప్పూనే ఈ సంవత్సరంలో స్కూల్ జరిగిన అనేక కార్యక్రమాలు పిల్లలను విహార యాత్రకు తీసుకువెళ్లడం, మండలస్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల పిల్లల పోటీలలో మన పాఠశాలకు 10వాటిలో పాల్గొంటే మన పాఠశాలకు 7బహుమతులు వచ్చాయన్నారు. పాఠశాల వార్షికోత్సవంలో 50మంది పిల్లలతో ప్రతీఒక్క పిల్లవాడిని అందులో పాల్గేనే విధంగా ఒక మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం రేణుక, రజిత, ఎంపీటీ చైర్మన్లు స్వాతి, లావణ్య అంగన్వాడి టీచర్లు బీ.రుషేంద్ర, వి.రేణుక బి.అంజలి కె.శ్రీవిద్య ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు భవననిర్మాణ కులీ మృతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :



ప్రమాదవశాత్తు భవననిర్మాణ వలస కులీ మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడి బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలోని బల్లెకురువ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఆచ్చి వెంకటేశ్వర్లు(61) అను భవననిర్మాణ వలస కూలి సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలంలోని పట్టణ కేంద్రానికి చెందిన గుంజి సుబ్బారావు అనే అతన వద్ద ఉంటు చుట్టుపక్కల మేస్త్రీగా వృతి చేసేవాడు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నూతన ఇంటి నిర్మాణం కుదుర్చుకున్న క్రమంలో ఆదివారం నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద తొమ్మిది రోజుల క్రితం పోసిన గోడ సజ్జా సెంట్రింగ్ బాక్స్‌లు తొలగించగ ప్రమాదవశాత్తు సజ్జా ఒక్కసారిగా సదరు వెంకటేశ్వర్లు ఎడమ బుజంపై పడడంతో అక్కడికక్కడే మరణించి నాడు. మృతుడికి కూతురు కలదు. మృతుడి బంధువు తన్నీరు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ హమీద్ దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే శ్రీహరి

జనగామ, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :



జిల్లా కేంద్రం యశ్వంతపూర్‌లోని శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం మాజీ సర్పంచ్ చింత స్వామి కుమార్తె వివాహ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు, నామాల బుచ్చయ్య, లోనే శ్రవణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి పై అవగాహన సదస్సు

నర్మెట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భూభారతపై మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనదని తాసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం పనిచేస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలకేంద్రంలోని కేవీఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంబంధిత అధికారులు, రైతులు తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు

రఘునాథపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అభివృద్ధి ప్రదాత విజనేరి 2047 సంక్షేమ సాంకేతిక ప్రపంచ మేధావి తెలుగు ప్రజల్లో హృదయాల్లో ఆయన ఒక ప్రత్యేక స్థానం దశాదిశా చేసిన మహానాయకుడు ప్రజల వద్ద పాలన ద్వారా సంఘాలు జన్మభూమి శ్రమదానం ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్న నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ పండ్లుపంపిన చేశారు. పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు మహమ్మద్ జాంగిర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు, అద్దూరి శ్రీనివాస్, మాల మల్లేశం, మరపాక యాదగిరి, పన్నాల బక్కయ్య, పన్నాల శ్రీనివాస్, పిన్నింటి మల్లారెడ్డి, కాదునూరి మధుసూదన్, ఉమ్మగోని శ్రీహరి,ఎండి సికందర్, గండికోట యాదగిరి, మలకపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి పూజలు

గణపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి క్యాస జయరాం రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# చిన్నారి ప్రాణం.. మంత్రులకు భారం

**పసిపిల్లలపై మంత్రుల చిన్నచూపు**

**పసికందు మృతదేహాన్ని చూసే సమయం లేని మంత్రులు**

**కమిటీతో కాలక్షేపం**

**గ్రంథాలయ చైర్మన్ గ్రామ సమీపంలో వరుస ఘటనలు**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మంత్రుల పర్యటన రోజే పసికందు ఊరిపి గాలిలో కలిసింది.. ఓటు హక్కు ఉంటేనే పట్టించుకుంటాం అన్నట్టు మంత్రుల తీరు బయటపడింది.. ఓటు హక్కు ఉంటేనే న్యాయం.. లేకుంటే అన్యాయం అన్నట్టు కాంగ్రెస్ తీరు అయింది.. భూ భారతి పర్యటనలో మంత్రుల కళ్ళు నెత్తికెక్కింది.. ఆగిన చిన్నారి గుండెను చూసి చలించలేకపోయారు కాంగ్రెస్ మంత్రులు.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఊరి సమీపంలో కొన్ని వరుస ఘటనలు జరిగాయి. చిన్నారి మృతి చెందితే పట్టించుకోని నాథుడే లేకపోయే.. కానీ చిన్న చిన్న పంచాయితీలు చేయడానికి మాత్రం రెడీ అయ్యారు కొందరు చైర్మన్ లు..

**పిల్లలపై ఎందుకు ఈ వివక్ష..**

ఈ రోజుల్లో ఓటు హక్కు ఉన్నవారికి మాత్రమే ఓటుకు నోటు ఇచ్చి గెలిచి అంతంత మాత్రంగా జనాలకు ప్రభుత్వ సదుపాయాలు కల్పించి తిరిగి ప్రజల సొమ్ము దొచుకుంటున్నారు. ఓటు హక్కు ఉన్నవారికి మాత్రమే ప్రభుతం నుంచి వచ్చే పథకాలు అనుభవిస్తున్నారు. ఓటు హక్కు లేని విద్యార్థులకు, పసిపిల్లలకు మాత్రం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు ఇచ్చిన కూడా వారి చెంతకు చేరలేక మధ్యలో బ్రోకర్ పాలు అవుతూనే ఉన్నాయి. ఓటు హక్కుంటేనే విలువలు ఉన్నాయి అనుకుంటే ఈ రోజుల్లో ఆ విలువ పిల్లలకు మాత్రం దక్కదు. ప్రతి ఒక్క ఇంట్లో ఓటు హక్కు లేని పిల్లలే ఉంటారు..

**చిన్నారి ప్రాణం.. మంత్రులకు భారం**

వెంకటాపూర్ మండల కేంద్రంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క వచ్చే క్రమంలో ములుగు పర్యటన రోజే పసికందు ఊరిపి గాలిలో కలిసింది.. ఓటు హక్కు ఉంటేనే పట్టించుకుంటాం అన్నట్టు మంత్రుల తీరు బయటపడింది.. ఓటు హక్కు ఉంటేనే న్యాయం.. లేకుంటే అన్యాయం అన్నట్టు కాంగ్రెస్ తీరు అందరికి అర్థమైంది. భూ భారతి పర్యటనలో మంత్రుల కళ్ళు నెత్తికెక్కింది.. చిన్నారి శవం చూసి కూడా చూడనట్టు భూ భారతి ముఖ్యమన్నట్టు ముందుకు సాగారు. చిన్నారి మృతదేహాన్ని చేతులతో ఎత్తి చివరి చూపును మంత్రుల పర్యటనలో చూపిస్తుంటే ప్రతి ఒక్కరి గుండె చలించిపోయింది. కానీ మంత్రులు మాత్రం భారంగా మారింది.. ఈ భారాన్ని మోయకుండా, చూడకుండా, పట్టించుకోకుండా వెళ్లిపోయారు. ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సొంత ఊరు అయిన బండారుపల్లిలో చిన్నారి మృతిచెందితే పట్టించుకోని పరిస్థితి నెలకొంది. గతంలో హాస్టల్ లో విద్యార్థులు పాము కాటుకు గురైన కూడా మంత్రులు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కానీ చిన్న చిన్న పంచాయితీలు చేయడానికి మాత్రం రెడీ అయ్యారు.

**కమిటీ దర్యాప్తు సాగుతూనే ఉంటుంది**

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శుక్రవారం ములుగు సర్కార్ ఆసుపత్రిలో పసికందు మరణం పై జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ఆధ్వర్యంలో నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. ఆసుపత్రిని సందర్శించి గర్భిణీ స్త్రీ జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు వివరాలు ఉన్న రిపోర్టును పరిశీలించారు. పూర్తి నివేదిక ను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే.. చిన్నారి మృతిపై మంత్రి కమిటీని వేసి దర్యాప్తు చేయిస్తున్నారు. ఇదంతా ఉత్త కమిటీ అని, సమయాన్ని వృథా చేయడం తప్ప ఎలాంటి దర్యాప్తు లేదని కొందరు అభిప్రాయపడ్డారు. ఈ కేసును పక్కదారి పట్టించడానికే కాలక్షేపం చేస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కమిటీలు ఎన్నో చూశామని, చేతులెత్తేయడానికే ఇలాంటి కమిటీలు ఉన్నాయాని, ఇలాంటి కమిటీలు కాలక్షేపానికి మాత్రమే పనికొస్తుందని, ఈ రోజు వరకు కమిటీ ఎలాంటి దర్యాప్తు ముందుకు సాగించలేదని, ఎలాంటి సాక్షాలు తెలుపలేదని, నిరక్ష్యం వహించిన వారిని గుర్తించలేదని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మృతదేహం పట్ల ఎలాంటి సమాచారాన్ని ఇవ్వలేదని, దీని వెనుక ఎవరున్నారనేది ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

**కులాలపై ఉన్న మక్కువ పసికందుపై లేకపోయే..**

ఓ మల్లి టీమ్ అయిన ఓ కీలక వ్యక్తి కొంతకాలం మల్లి అదేశాలమేరకు తన అడుగుజాడల్లో నడిచాడు. అవసరానికి పార్టీ మారే మల్లి చివరికి కాంగ్రెస్ లో చేరి హస్తానికి వ్యతిరేకం కాగా.. సదరు వ్యక్తి కూడా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మారాడు. ఇప్పుడు కేవలం బిసి కులగణన పైనే దృష్టి పెట్టి ఓట్ల కోసం తిప్పలు పడుతూ.. ఓట్లప్పుడు కాంగ్రెస్ పాలన మంచిది అంటూ ప్రచారం చేసి తీరా సమయానికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిరక్ష్యం వల్ల పసికందు మృతిచెందితే.. మంత్రుల పర్యటనలో కుటుంబసభ్యులు చిన్నారి మృతదేహాన్ని బాహుబలిలో ఓ సన్నివేశంలో ఉన్నట్టు చిన్నారిని మంత్రులకు చూపించిన కూడా మంత్రుల హృదయాలు చలించలేకపోయాయి.. కానీ ఆ మల్లి అనుచరుడు ఆ పసికందు మృతదేహం వెనుక ఉండి ఫోటోలు తీసాడు తప్పా ఏమి చేయలేకపోయాడు.. చిన్నారి మృతి పట్ల ప్రశ్నించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. చివరికి చిన్నారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తప్ప ఎవరూ అండగా లేకపోయారు.. కాంగ్రెస్ రావాలి మార్పు కావాలి.. అంటే ఇదేనేమో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



**ముందస్తు అరెస్టు చేయించే మంత్రులు ముందస్తు పరామర్శ తెలీదా..?**

బీజేపీ ప్రధాన కార్యదర్శి వీరేందర్భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క లు వెంకటాపూర్ మండలానికి ములుగు నుంచి ర్యాలీగా వస్తున్న క్రమంలో ములుగు ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్షానికి మృతిచెందిన చిన్నారిని చూసే సమయం, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించే సమయం కూడా లేకుండా పోయింది ఈ మంత్రులకు..సభకు ముందు ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయించడం తెలిసిన మంత్రులకు ముందస్తు పరామర్శించడం తెలియదా.. ఓటు హక్కు లేని చిన్నారి కంటే సభ ముఖ్యమైందా ఈ మంత్రులకు..? ఇది ప్రజల పాలన, ప్రజాపాలన, పేదల పాలన, కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప మీకు ఏది చాతనైందని.. కనీసం పరామర్శించే సమయం కూడా లేని మీకు ఎన్నికలప్పుడు ఓట్లు అడుక్కోవడానికి సమయం ఎలా వస్తుంది.. ఎన్నికల ముందే ఓట్ల కోసం అన్ని చేస్తామంటారు.. మంత్రులు అయ్యాక ఏమి చేయలేరని రాష్ట్రం అంతటా తెలిసింది. మృతిచెందిన పసికందును కూడా చూడలేని ఈ



## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పుప్పాలగుట్ట మరియు 29వ డివిజన్ లోని రామన్నపేటలో ఆదివారం నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం భోజన వితరణ కార్యక్రమంలో భాగంగా పలువురికి సురేఖ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రైస్తవుల పవిత్ర మత గ్రంథమైన బైబిల్ ను మంత్రిగారికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ప్రవచించిన లౌకికవాద స్ఫూర్తితో సర్వమానవ సమానత్వం అనే భావనను అంతఃకరణ శుద్ధితో అమలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దళిత క్రిస్టియన్లకు ఎంతో ఊరటనిస్తున్నాయని మంత్రి తెలిపారు.



# వరంగల్ వార్త

## బిఆర్ఎస్ రజితోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

*భీమదేవరపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

ముల్కనూరులో టిఆర్ఎస్ రజితోత్సవ సభ పోస్టర్ బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఆదివారం రోజున తెలంగాణ స్థూపం వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ తో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 27న ఎలుకతుర్తిలో జరిగే హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రజిత ఉత్సవ సభ ఏర్పాటు చేయగా పది లక్షల అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భీమదేవరపల్లి మండల నుండి కేసీఆర్ అభిమానులు 15 వేలకు పైగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మడిశెట్టి కుమారస్వామి అప్పని బిక్షపతి దార్నా శ్రీనివాస్ మాడుగుల అశోక్ రజనచారి అంబాల చక్రపాణికండే సుధాకర్ ఎర్ర జోవినయ్ పాల్గొన్నారు

## రైతు బిడ్డకు ప్రోత్సాహకాలు

*భీమదేవరపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

ఎం సి ఆర్ సి రైతు బిడ్డలకు ఉన్నత విద్యా ప్రోత్సాహకాలు అందజేశారు. ఆదివారం రోజున ర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్



సొసైటీ లిమిటెడ్ ప్రధాన కార్యాలయం నందు సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ఎంసెట్ 20 24 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంఘం రైతు బిడ్డలైన మెడిసిన్ డెంటల్ ఫార్మడి విద్యను అభ్యసించే వారికి 20 వేల రూపాయలు, ఇంజనీరింగ్ బీఫార్మసీ బిఎస్సి అగ్రికల్చర్ హార్టికల్చర్ నర్సింగ్ చదివే సంఘం రైతుబిడ్డలకు 15000 చొప్పున మొత్తం 112 మంది కి 17 లక్షల 30 వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు సంఘం అధ్యక్షులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, పాల్గొన్నారు

## మామిడి తోటలో పరిశీలన

*భీమదేవరపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

మామిడి తోటలను మండల ఉద్యాన అధికారి సుస్మిత పరిశీలించారు. ఆదివారం రోజున భీమదేవరపల్లి మండల పరిధిలోని గట్ల నర్సింగాపూర్ ,ముత్తారం వంగర, వడగండ్ల వానకు మామిడి తోట కాయలు రాలిపోవడంతో తీవ్ర నష్టాన్ని రైతులు ఉద్యానవనాధికారికి వివరించడంతో మామిడి తోటలను పరిశీలించారు.

# రైతే రాజ్యానికి ఆపన్నహాస్తుడు

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*సంగెం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

రేతే ఈ రాజ్యానికి ఆపన్నహాస్తుడు అని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కితాబిచ్చారు. సంగెం మండల పరిధిలో ఎఫ్ఏసిఎస్ కాపుల కనపర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున షాపూర్ ,తీగరాజుపల్లి ,సోమ్లాతండా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వరంగల్ జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి రైతు వెన్నుముఖ లాంటివాడని రైతే ప్రపంచ సమాజానికి ఆపన్నహాస్తుడిగా మానవాళిని కాపాడుతున్న మహనీయుడని రైతులేనిదే రాజ్యం లేదని సమాజంలో మానవ జీవన మనుగడ కొనసాగాలంటే అందుకు ఆదుకునే రైతు ఒక్కడు మాత్రమే అని అలాంటి రైతును కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకునేందుకు అన్ని విధాలుగా సిద్దంగా ఉందని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో రైతు శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు గర్వంగా బ్రతికేలా కృషి చేస్తుందని మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పండించిన పంటలు ప్రపంచ మార్కెట్‌లో పోటిపడి



అమ్ముకునేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్దం చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఆదునిక వ్యవసాయంపై శిక్షణ ఇచ్చే బాధ్యతలో రైతు సహకార సంఘాలకు ఇస్తుందని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వారి సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి పథకాలు అమలు చేసే దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యానికి ఏ గ్రేడ్‌కు 2320 రూపాయలు, కామన్ రకానికి 2300ల ధర చెల్లిస్తుందని రైతులు ధళారులను నమ్మి ఆశ్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. సన్నరకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ధాన్యాన్ని 17 శాతం మాయుశ్చర్ ఉండాలని నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరళించాలని లారీలలో మిల్లులు తరళించిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలని ఆయన సూచించారు. కేవలం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకూడదని మరోసారి రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ యాకయ్య, ఎంపిడివో కే.రవీందర్, కాపులకనపర్తి సొసైటి చైర్మన్ సంపత్‌గౌడ్, ఎనుమాముల డైరెక్టర్ అచ్చనాగరాజు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, మాజీ సర్పంచ్‌లు కరుజుగుత్త రమాగోపాల్, గుగులోతు మంగ్యానాయక్, కాసం అంజనేయులు, జిల్లా నాయకులు కందకట్ల నరహరి, కరుజుగుత్త గోపాల్, ఇటుకాల సుమన్, మైనాల రవీందర్, గుండా అభిలాష్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇటుకాల రాములు, ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ

**ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**పంపించిన 40వేల రూపాయిలు రైతు**

**కుటుంబానికి అందజేశారు.:**

*మంగపేట,ప్రభాతవార్త*

మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు కుటుంబనీకి ఆర్థిక సహాయా న్నిబీ ఆర్ ఎస్ నాయకులు అందజేసారు .బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్ మణ్ బాబు మృతుని కుటుంబానికి రూ.40 వేల రూపాయిలు పంపించగా ఆ డబ్బులను మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్షి ్మ నారాయణ ఆధ్వర్యంలో .రైతులు కుటుంబానికి 40వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్షి ్మ నారాయణ, పీ ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి ,నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు ,కోరేం నర్సింహులు, ఆలే జనార్ధన్, నాలి సూర్యనారాయణ, అప్జల్ పాషా, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, తదితరులు పాలుగోన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*నేరేడుచర్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



ఈ నెల 27న వరంగల్ లో బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రికేసీఆర్ సారథ్యంలోజరగబోయేరజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు కోరారు, ఆదివారం దిర్శించర్ల గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ రజతోత్సవ సభకు ఇంటికొకరు కదలి రావాలని కోరారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను, మాజీ అధ్యక్షులు పత్తేపురం వెంకటేశ్వర్లు, నన్నేపంగ సైదులు, కార్మిక అధ్యక్షులు కనకరాజుల రాంబాబు,సోషల్ మీడియా కత్తి అనిల్, గ్రామ మత్స్యశాఖ చైర్మన్ పంగ నాగరాజు, మాజీ ఎంపీటీసీ జానయ్య, అంజమ్మ, వాసికర్ల రామయ్య, కురుకుంట్లవసంత రెడ్డి, కోటిరెడ్డి, వెంకన్న, పంగ గుర్వయ్య, పార్థనబోయిన నాగరాజు చిన్న లచయ్య, సైదులు, నవీన్, రాజు, వీరయ్య, శ్రీనివాస్ ,విజయ్, రాములు, మణికంఠ, వెంకటేశ్వర్లు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవకాశాలన్నీ అగ్రవర్ణాలకైతే..

**బీసీలు బహుజనులు ఓట్లు ఎందుకు వేయాలి..?**

**- రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమలక్ష్యం కావాలి**

**- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



అవకాశాలన్నీ అగ్రవర్ణాలకైతే.. బీసీలు బహుజనులు ఓట్లు ఎందుకు వేయాలని, రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమలక్ష్యం కావాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ అన్నారు. ఆదివారం బీసీ రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ నేతృత్వంలో, రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ అధ్యక్షతన విజయ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జనగామ ముఖ్య నాయకుల సమావేశానికి అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కన్వీనర్‌గా పండుగ హరీష్, కో కన్వీనర్ నిమ్మల కుమారస్వామి, జిల్లా ఇన్చార్జిగ అంబటి రాజయ్య గౌడ్‌లకు నియామక పత్రం అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్ములా 21కు జనగామజిల్లా ను పైలెట్ ప్రాజెక్ట్ ఎంచుకోవటం జరిగిందని, గ్రామ, పట్టణ ,మండల కమిటీల నిర్మాణం ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు. అయితే రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42అవకాశాలను, 4జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి అప్పచెప్పటం ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు, లోకాయుక్త, సీఎంఓ (ముఖ్యమంత్రి) కార్యాలయ అధికారులు, కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీల కేటాయింపులు, ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న లోపభూయిష్ట విధానాలకు తార్కాణం అన్నారు.రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ..ఫార్ములా 21ను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్‌లో 21మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగ్నిపుగా నూతన జిల్లాల పర్యటనను ఆదివారం నుండి ప్రారంభిస్తున్నట్లు దాసు సురేష్ తెలిపారు. అనంతరం రాబోయే స్థానిక సంస్థలఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్, రాష్ట్ర మహిళా సభ్యురాలు జంగోని స్వరూప, ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్, హన్మకొండ మండల ఇన్చార్జి గోవిందుల జనార్ధన్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, జనగామ జిల్లా బీసీ నాయకులు మాచర్ల బిక్షపతి, రక్షిత, సేవల్లి సంపత్ యాదవ్, మంగళంపల్లి రాజు, పండుగ హరీష్, అంబటి రాజయ్య గౌడ్, దూడల రాజా సంపత్ గౌడ్ నిమ్మల కుమార స్వామి ,పిట్టల రజనీకాంత్ ,పిట్టల అభిషేక్ బండి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఏప్రిల్ 20 , ప్రభాతవార్త:*

మండలంలోని నడిగూడెం, కరివిరాల విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఏఈ కె. సైదయ్య తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ రత్నవరం, నడిగూడెం వ్యవసాయ ఫీడర్స్, కరివిరాల సబ్ స్టేషన్ పరిధిలో కాగిత రామచంద్రపురం 11 కెవి ఫీడర్ లైన్స్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు నడిగూడెం, రత్నవరం, కాగిత రామచంద్రపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయముకలగనున్నందున సహకరించాలని కోరారు.

# గ్రామాల్లో తిరుగుతూ బాధితులను పరామర్శ

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*చెన్నారావుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలంలో పలు గ్రామాలను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ముందుగా మండలంలోని జల్లి గ్రామంలో సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తల్లి తొగరు విజయ ప్రథమ వర్ధంతి వేడుకలు ఆదివారం జరిగాయి. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇదే గ్రామంలో పింగిలి రజినీకర్‌రెడ్డి కుమారుడు పింగిలి యశ్వంత్‌రెడ్డి గుండెవ్యాధితో ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని సైతం పరామర్శించారు. అలాగే మండలంలోని అమీనాబాద్ గ్రామంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు కడ్దూరి సంపత్‌రెడ్డి తల్లి ప్రథమ వర్ధంతి వేడుకలు



జరుగగా ఇందులో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో దాసరి బాలజోజి ఇటీవలే మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చెరువుకొమ్ముతండాలో బోడవాల్య భార్య బోడనామ్‌కి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పుల్లయ్యబోడు తండాకు చేరుకొని ఇటీవలే టిప్పర్ క్రింద పడి మృతిచెందిన బాలుడు భూక్య అనిల్ కుటుంబాన్ని సైతం ఎమ్మెల్యే పరామర్శించి నివాళ్లర్పించారు. వీరి వెంట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు కేతిడి వీరారెడ్డి, బాదావత్ విజేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మజ్జిగ రాంబాబులతో పాటు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

*నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*



పట్టణంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ సంవత్సర జన్మదిన వేడుకలను అడ్‌హాక్ కమిటి మెంబర్ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కొక్కు జంపయ్య, వేములపల్లి సూర్యప్రకాష్‌రావు, అల్లాడి వెంకటనారాయణ, పంచమర్తి రామారావు, కొదాటి దేవేందర్‌రావు, నాయిని కుమారస్వామి, తిరుపతిరెడ్డి, మండల సదానందం, కొర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

*చెన్నారావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*

ఈస్టర్ పండుగ వేడుకలను క్రైస్తవ మతస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. యేసుక్రీస్తు చనిపోయి సిలువ వేసిన రోజును గుడ్‌ఫ్రైడేగా తిరిగి మరల లేచాడనే విశ్వాసంతో వారు ఈస్టర్ పండుగను జరుపుకుంటారు. ఈ మేరకు స్థానిక సేయింట్ జాన్ చర్చిలో రెవ.ఇ.సహోదర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రతి వ్యక్తి విశ్వాసం కలిగి ఉండాలని, యేసుప్రభువు చూపిన మార్గాన్ని ఎంచుకోవడం ఎంతో మంచిదన్నారు. అనంతరం భక్తులకు వివిధ రకాల పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల స్వప్న, గోపు శ్రీనివాస్‌రెడ్డి, బండారి బిక్షపతి, గట్ల రవీందర్, గట్ల హానూక్, ముదురుకోల సాంబయ్య, గౌతమ్, శంకేషి రంజిత్, మర్రి రమేష్, పెంతల శ్రీను, గాండ్ల చంటి, జ్యోతి, సబిత, అంజలి, మంజుల, మేరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## కస్నాతండాలో చోరి

*నెక్కొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*



మండలంలోని కస్నతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఓ కిరాణం షాపులో చోరి జరిగిన సంఘటన ఆదివారం నెలకొంది. పోలిసులకు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పానుగంటి అశోక్ కిరాణం షాపులో గుర్తు తెలియని దొంగలు కిరాణం యొక్క షటర్ గడ్డపారతో పైకి లేపి షాపులో నగదు రూ.9వేలు, కిరాణం సామాను అందాజ 2300, మొత్తం 11300వాటిని దొంగిలించినట్లు ఇట్టి విషయంపై పోలిసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఏఐటియుసి జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

*నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*




ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సప్లై హమాలీ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ స్టేట్ సివిల్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఆదివారం సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ అమాలి కార్మికులు చనిపోతే 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఈ ఎస్ఐ అమలు చేసి హెల్త్ కార్డులు ఇవ్వాలని సహజ మరణం చెందితే 30వేల రూపాయలు ఇవ్వాలని కార్మికులు సాధించుకున్న హక్కుల పైన కేంద్ర ప్రభుత్వం పెత్తనమేందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. సివిల్ సప్లై కార్మికులు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మహేందర్, రవి, కిషోర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

*నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, జిల్లా నాయకులు నల్లమనోహర్‌రెడ్డిలు కోరారు. ఆదివారం పట్టణంలోని 17, 18వ వార్డులలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 నెపలెకల ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 500 పూర్తి అయినప్పటికి కూడా ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు రాభోయే రోజుల్లో ప్రజలు బుద్ది చెబుతారన్నారు. అన్ని వర్గాల ప్రజలను రైతులను, మహిళలను, యువకులను, ఉద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాభోయే రోజుల్లో భవిష్యత్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా కోరారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి



కార్యక్రమాలు నేటికి నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చిన నిధులతోనే అభిశృద్ధి పనులు జరుగుతున్నవి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు నిధులు తీసుకురాకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 17, 18 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళి వచ్చి సభను విజయవంతం చేయావల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండి ప్రవీణ్, వాసం సాంబయ్య, శివరాత్రి స్వామి, బీసీ సెల్ అధ్యక్షులు పుల్లూరి స్వామి, 17వ వార్డు అధ్యక్షులు రచ్చ రఘు, 18వ వార్డు అధ్యక్షులు రాయరాకుల సారంగపాణి, సీనియర్ నాయకులు అప్పాల సుదర్శన్, తోటకూరి సదానందం, 17వ వార్డు, 18వ వార్డు పార్టీ నాయకులు సకినాల రవి, నాతి రమేష్, పుల్లూరి రాంబాబు, కొమురయ్య, నాతి సదానందం, వేల్పుల శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి పరామర్శ

*చెన్నారావుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని గ్రామ పెద్దలు పరామర్శించారు. గ్రామానికి చెందిన దాసరి బాలజోజి ఇటీవలే మృతిచెందారు. ఈయన దశదిన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ మేరకు స్థానిక పునితరాయప్పదేవాలయం గుడిపెద్దలు నరిశెట్టి కస్పరాజు, కొండవీటి ప్రదీప్‌కుమార్‌లు బాలజోజి మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట పూదోట సుందర్‌రాజు, రెడ్డిమాస్ కిషోర్, మద్దినేని జాన్‌క్రిష్టోఫర్, నరిశెట్టి బాలస్వామి, పుట్టి రాకేష్, కన్నెదారి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**భూపాలపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**




భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ కార్యక్రమానికి మద్దతుగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. ఎమ్మెల్యే గారు పట్టణంలోని జామా మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముస్లిమ్ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముస్లిమ్ ల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శించారు. కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిమ్ సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**భూపాలపల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణ కేంద్రంలో బస్టాండ్ దగ్గర శ్రీ అక్షర చారిటీస్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుతోట కార్తీక్ ఏర్పాటు చేసిన చలివేంద్రమును భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇటువంటి సమాజ సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని నిర్వాహకులను అభినందించారు.అనంతరం రెడ్డి కాలనీలో గల సీసీ రోడ్ ప్రారంభ కార్యక్రమానికి హాజరై టెంకాయ కొట్టారు. తదనంతరం సుభాష్ కాలనీలో గల ఇండోర్ స్టేడియం మరియు ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలించినారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్టేడియం, ఆడిటోరియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు.అనంతరం కార్ల్ మార్క్స్ కాలనీలో గల శ్రీ మద్విరాట పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, భక్తులు ఎమ్మెల్యేకు తిలకము పెట్టి శాలువాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి పై నేడు అవగాహన సదస్సు

**భూపాలపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి మండల రైతుల కోసం 21042025 సోమవారం ఉదయం 10.00 గంటలకు మన భూపాలపల్లి లోని ఏ ఎస్ ఆర్ గార్డెన్స్ నందు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించినటువంటి భూ భారతి , ఆర్. ఓ. ఆర్.చట్టం,2025 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని భూ చట్టము పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి మండలములోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు

**భూపాలపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో సార్వత్రిక విద్యాపీఠము (టాస్, ఓపెన్ స్కూల్ సొసైటీ) ఇంటర్ మరియు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షకు 369 మంది దరఖాస్తు చేసుకోగా 346 మంది హాజరైనట్లు 23 మంది గైర్హాజరు కాగ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో పదవ తరగతికి 197 మంది దరఖాస్తు చేసుకోగా 172 మంది హాజరైనట్లు 25 మంది గైర్హాజరైనట్లు వారు తెలియజేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందము మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వైద్యం మరియు త్రాగునీరు మౌళిక సదుపాయాలు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ వారు మూడు పరీక్ష కేంద్రాల్లో బందోబస్తు నిర్వహించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేటట్లు చూశారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

**భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలంటే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపూ , జై భీమ్, జై సంవిధాన్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో కమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ తోట సంతోష్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, నాయకులు భార్గవ్ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన కేయూ కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల సమ్మె

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రెండవ రోజు తమ సమ్మెను కే యు అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ప్రొఫెసర్ జేఏసీ నేతలు డా.శ్రీధర్ కుమార్‌లోథ్, డా.సాదు రాజేష్, డా. మాదాసి కనకయ్య,డా. ఆరూరి సూర్యం తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని, లేనట్లయితే రాష్ట్రంలో 12యూనివర్సిటీలు సంక్షోభంలోకి వెళ్లబోతున్నాయని, అనేక సంవత్సరాల తరబడి విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించడం తగింది కాదని ఈ సందర్భంగా విమర్శించారు 1200కు పైగా కుటుంబాలు ఆవేదనతో సమ్మెలోకి రావడం జరిగిందని ఆయా యూనివర్సిటీలో వి.సీలు బాధ్యతలు తీసుకొని ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.బైరి నిరంజన్ డా.జాల సత్య,డా. సూర్యనారాయణ, డా.చంద్రశేఖర్, డా.రఘువర్ధన్ రెడ్డి, డా.సునీత, డా.సంగీత్ కుమార్ డా.భాగ్య, డా.సుకన్య, డా.ఉషా కిరణ్, డా.శ్రీలత, డా.సత్యనారాయణ, సిద్దార్థ్, రంజిత, మనీష్, రూమన అబ్దిల్ డా.భాగ్యలక్ష్మి, డా.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## కోటగుళ్లలో స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ ప్రత్యేక పూజలు

### రూ 5 వేలతో దాన బస్తాలు వితరణ

**గణపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ ధరంసోతు వెంకన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వర, గణపేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ వెంకన్నను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. మొదటిసారి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆర్డిఓ వెంకన్న కోట గుళ్ళ గోశాల గోమాతలకు రూ.5 వేల తో దాన బస్తాలను అందజేశారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలు అందజేసిన ఆర్డిఓ వెంకన్నకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## భూభారతి అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

### తాహ సిల్దార్ హేమ

**చిట్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఈనెల 22న నిర్వహించనున్న భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం 2025 ను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తహసిల్దార్ హేమ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి ఆర్ఓఆర్ చట్టం 2025 తీసుకువచ్చిందని పేర్కొన్నారు. చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 22న నిర్వహించబోయే అవగాహన సదస్సుకు మండలంలోని రైతులందరూ హాజరై విజయవంతం చేయాలని తహసిల్దార్ హేమ కోరారు.

## శివాలయ నిర్మాణానికి రూ లక్ష విరాళం

**చిట్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**

మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి కాల్వ రాజిరెడ్డి రూ 1.11.116 ల విరాళాన్ని అందజేసి తమ శివ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, గ్రామస్తులు మోత్కూరి నరేష్, బిల్లా సత్యనారాయణ రెడ్డి, కాల్వ స్వామి రెడ్డి, బొమ్మ శంకర్ గౌడ్, కొక్కుల సారంగం, మోత్కూరి రాజు, తీగల నాగరాజు, సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మండల రాఘవరెడ్డి, చెక్క నరసయ్య, తిప్పన వేణి రవి, చింత నిప్పుల మధు, ప్రధాన అర్చకులు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఆదర్శప్రాయుడు సంత్ సేవాలాల్

**-ఘనంగా సంత్‌సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు**

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**



మరిపెడ,ఏప్రిల్20,ప్రభాతవార్త: నేటి కాలంలో గిరిజనే యువతియువకులకు శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజన ఆదర్శప్రాయుడని ఎంపి బలరాంనాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముందుగా బంజారా మహిళా గిరిజనులతో కలసి సాంప్రదాయబద్దంగా నృత్యాలు చేశారు. సద్గురు సేవాలాల్ మహరాజ్ 286జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తాను ఉన్న పరిసరాలను గమనించి, మన సమాజానికి ఆదర్శంగా నిలువాలని, సమయం ఆసన్నమైందని భావించి 12ఎండ్ల ప్రాయంలోనే ఆదర్శ వ్యక్తిగా మారాడన్నారు. సేవాలాల్ గిరిజనులు స్థిర నివాసం ఏర్పర్చుకునేందుకు పశుసంపదతో పాటు వ్యవసాయం చేస్తూ ఆదర్శ జీవనానికి బాటలు వేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని అట్టి అప్పులను అదిగమించి సబ్బండ వర్గాల అభివృద్దే ద్యేయంగా ప్రజారంజకమైన పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఉత్సవాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా బాధ్యులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, సుధాకర్‌నాయక్, బట్టునాయక్, ఐలమల్లు, పెండ్లి రఘువీరారెడ్డి, ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, నూకల అభినవ్‌రెడ్డి, తాజుద్దీన్, రాంలాల్, అఫ్జల్, అంబరీష, రంగన్నగౌడ్, రవినాయక్, విజయ నాయక్, సురేష్, ప్రమోద్, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాల హస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్20,ప్రభాతవార్త: మహబూబాబాద్‌లోని బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని ఆర్డివో కార్యాలయం వద్ద ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని కానిస్టేబుల్ పేరుతో బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనితను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా హాస్టల్‌లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా ఎవరు స్పందించలేదని హాస్టల్ వార్డెన్‌ను రక్షించడానికి కృషిచేస్తున్నారన్నారు. హాస్టల్‌లో ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్న వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, జైల్‌సింగ్, సురేష్‌నాయక్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఆవిర్భావ సభలను గ్రామగ్రామాన జరుపాలి

బయ్యారం,ఏప్రిల్20,ప్రభాతవార్త:



భారతదేశంలో రివిజనిస్టు నయా రివిజనిస్టు విధానాలను తుత్తునియలు చేసి విప్లవ పంథాను ఆవిష్కరించుకున్న ఏప్రిల్ 22దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందా ద్వారా మాత్రమే భారతదేశ నవ సమాజ విముక్తికి మార్గమని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా సెక్రటేరియెట్ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ సిపిఐ ఎం.ఎల్ ఆవిర్భావ స్ఫూర్తితో ప్రజాయుద్ధ పందా మార్గంలో వేలకొలది విప్లవ యెదులు, వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ ఎం.ఎల్ ఆవిర్భావ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వండి



ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఉద్యోగ భద్రతకోసం పార్ట్ టైం అధ్యాపకులు చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వాలని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు వివిధ వర్గాలకి, సంఘాలకి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను డిమాండ్‌లను చలో సెక్రటేరియట్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపక నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకులకి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని జీవో నెంబర్. 21లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్‌ని పరిగణలోకి తీసుకొని జీవో మార్గదర్శకాలను కూడా మార్చాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధనకి ఇతర అధ్యాపక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తర్వాతే, ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతే ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల మద్దతును ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. పార్ట్ టైం అధ్యాపకుల డిమాండ్‌ల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుండి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవోజినాయక్ అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ రాజన్న, డాక్టర్ సురేష్, డాక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## మహబూబాబాద్ వార్త



## రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలి

**-డియంహెచ్‌వో రవిరాథోడ్**

మరిపెడ,ఏప్రిల్20,ప్రభాతవార్త:



ప్రభుత్వ దవాఖానాల్లో రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. ఆదివారం మరిపెడ మండలకేంద్రంలోని పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మందుల కొరత లేకుండా చూడాలని, వడదెబ్బ తగిలి ఎవరైనా వస్తే వెంటనే ప్రథమ చికిత్స చేసి జిల్లా ఆసుపత్రికి రిఫరల్ చేయాలన్నారు. వడదెబ్బ తగులకుండా ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు. ఒఆర్ఎస్ ద్రావణం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవిలో వడదెబ్బ తగులకుండా ఉండడానికి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ తనిఖీల్లో నర్సింగ్ ఆఫీసర్ చైతన్య, ఫిరోజ్, వీరన్న తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన వ్యక్తికి ఎమ్మెల్సీ ఆర్థికసాయం

బయ్యారం,ఏప్రిల్20,ప్రభాతవార్త:



మండలంలోని జికె పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్గఆ పనిచేస్తున్న చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సపందర్భంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్‌రెడ్డిని బయ్యారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌నాయక్, నీలం శ్రీనివాస్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, శ్రీనివాస్, రామారావు, రవి, శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కారు పల్టీ కొట్టడంతో వ్యక్తికి గాయాలు

మరిపెడ,ఏప్రిల్20,ప్రభాతవార్త: ప్రమాధవశాత్తు కారు పల్టీ కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుండెపూడి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని గుండెపూడి గ్రామానికి చెందిన వడ్డెబోయిన సుమన్ వృత్తిరిత్యా ఆర్.ఎం.పి కావడంతో గుండెపూడి గ్రామం నుండి సుబ్లేడు గ్రామానికి కారులో వెళ్తున్న క్రమంలో కారు అదుపుతప్పి మార్గమధ్యలో డివైడర్‌ను ఢికొట్టడంతో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో సుమన్‌కు గాయాలు కావడంతో 108వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వృత్తి విద్యలతో ఉపాధి అవకాశాలు

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వై నాయక్

తొర్రూరు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త

నేటి పరిస్థితులకు అనుగుణంగా యువతకు ఉపయోగపడే వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవాలని, వాటితో ఉపాధి అవకాశాలు పొందవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవై నాయక్ అన్నారు. మండల వజవారు వెలికట్ట గ్రామ పరిధిలోని పాలకేంద్రం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శారద ఐటిఐ కళాశాలలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ జాటోత్ శారద రమేష్‌తో కలిసి కేవై నాయక్ మాట్లాడారు. ఐటీఐ చదివిన వారికి దశ మారడంతోపాటు నూతన కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు కానున్నాయన్నారు. ఉపాధి లక్ష్యంగా



తీర్చిదిద్దిన నూతన కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి సాంప్రదాయ కోర్సులు స్థానంలో వృత్తి విద్య కోర్సులు చదివితే ఎవరి కాళ్లపై వారు నిలబడే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం వృత్తి విద్య కోర్సులకు ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ఐటిఐలో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బాబు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ టికు నాయక్, నాయకులు దామోదర్ రెడ్డి, స్థానికులు రామచంద్రనాయక్, హపావత్ సురేష్, జాటోత్ రాజారాం, తుకారం, హేమా నాయక్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతకుటుంబానికి ప్రజాప్రతినిధుల నివాళి

చిన్నగూడూరు,ఏప్రిల్20,ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం వెంకన్నగౌడ్ తండ్రి ముత్యం చిన్న బిక్షం అనారోగ్యంతో ఆదివారం మరణించడంతో పలువురు ప్రజాప్రతినిధులు వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు బిఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్‌లు ముత్యం వెంకన్నగౌడ్ కుటుంబాన్ని ఉగ్గంపల్లిలో పరామర్శించిన ఓదార్చారు. చిన్నబిక్షం అంతిమయాత్రలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత స్వయంగా పాడె మోసి నివాళులు అర్పించారు.

## తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

దంతాలపల్లి,20 ఏప్రిల్, ప్రభాతావార్త

దంతాలపల్లి మండలంలోని సొసైటీ పరిధిలో 9 గ్రామాల్లో దంతాలపల్లి, దాట్ల, కుమ్మరికుంట్ల, గున్నేపల్లి, రేపోని, వేములపల్లి ,రామంజాపురం ,పెద్దముప్పారం, రామవరం, ఐకెపి ఆధ్వర్యంలో తూర్పుతండ , గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిల్వ చేసిన సుమారు 35 వేల టన్నుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అక్కడక్కడ తూ తూ మంత్రంగానే కొనుగోలు ప్రారంభం అయ్యాయి తప్ప పూర్తి స్థాయిలో నిర్వహించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజులుగా రాశులు పోసి ఆరబెట్టుకుంటున్నారు. ఇటీవల రెండు దాపాల కురిసిన అకస్మిక వర్షాలకు ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవడం మళ్లీ ధాన్యాన్ని పోగుచేసుకొని రాశులుగా పెట్టుకొని కొనుగోలు కోసం ఎదురుచూస్తుండడం సరిపాటుగా మారిందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు, లారీల సరఫరా, మౌలిక సౌకర్యాల కల్పనలు నిర్వాహకులు సంబంధిత సిబ్బంది పట్టించుకోకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రానికి లారీలు రావడం లేదు అధికారులు పట్టించుకోవడం లేదు అకాల వర్షానికి ధాన్యం తడిసి పోతున్నాయి, చుట్టుపక్కల ఉన్న పశువులు ధాన్యం రాశుల మీద పడి తింటున్నాయనీ అంటున్నారు. ఇదిలా ఉండగా ఇంకా మిగిలిపోయిన వరి చేను కోసేందుకు హార్వెస్టర్ యంత్రాల వాళ్ళు 3000వేల నుంచి 4000వేల రూపాయలు ధర పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అన్నారం యాకుబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రేపల్లె రంగనాథ్

పర్వతగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

అన్నారం యాకుబ్ షావలి దర్గాలో యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపల్లె రంగనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి పర్వతగిరి మండలం అన్నారం యాకుబ్ షావలి దర్శనానికి వచ్చిన రేపల్లె రంగనాథ్‌ని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ శాలువాతో సత్కరించి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, యూతన కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ జనరల్ సెక్రటరి భూక్య విజేందర్, అన్నారం గ్రామ పార్ట అధ్యక్షులు గొడుగు రమేష్, అఖిల్, పృథ్వి, చీకటి రాజేష్,



## వ్యవసాయం దండుగ కాదు,పండుగే

### ఎమ్మెల్యే డా.మురళినాయక్

నెల్లికుదురు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం దండుగ అంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయం పండుగగా చేసి చూపిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి, ఎర్రబెల్లి గూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ లు గుండా వెంకన్న, పానుగోటి దేవేందర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయనితెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. ప్రతి క్వింటాలకు రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారుల నుండి నివేదికలు పొందాం. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోందన్నారు.

## ప్రభుత్వ పాలనా శాస్త్రం లో రిఫ్రెషర్ కోర్స్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :

నేటి (సోమవారం) నుండి ఈనెల 26 వరకు కేయూ ప్రభుత్వ పాలనా శాస్త్రం, మానవ వనరుల నిర్వహణ శాస్త్రంలోని రన్నింగ్ రీసెర్చ్ స్కాలర్స్‌కు మాత్రమే రీసెర్చ్ మెథడాలజీ మీద శిక్షణ తరగతులు వారం రోజులు నిర్వహించడం జరుగుతుందని విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస రావు తెలిపారు. రీసెర్చ్ మెథడాలజీ అంశాల మీద విశేష పరిశోధన అనుభవం ఉన్న సీనియర్ ఆచార్యులు బోధించటం జరుగుతుందని, డిపార్ట్మెంట్ స్కాలర్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రంథాలయానికి భవనం నిర్మించాలి

నెల్లికుదురు,ఏప్రిల్ 20. ప్రభాతవార్త



మండల కేంద్రంలో దశాబ్దాలుగా శిథిలావస్థలో కొనసాగుతున్న గ్రంథాలయానికి పక్కా భవన నిర్మాణం చేపట్టి, అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ హన్మకొండ హరిత కావేరి హోటల్‌లో రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ మహ్మద్ రియాజ్‌కు సీనియర్ జర్నలిస్టు, డిఎంజేయు రాష్ట్రప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వర్షాకాలం వచ్చిందంటే గ్రంథాలయం కురువడం మూలంగా పుస్తకాలు తడిసి ముద్ద అవుతున్నాయని, ఈ క్రమంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య రోజురోజుకు తగ్గుతుందని ఇప్పటికైన స్పందించి గ్రంథాలయ శాఖ పక్షాన పున:నిర్మాణం చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## యువకుడు బలవన్మరణం

దంతాలపల్లి, ఏప్రిల్ 20,ప్రభాతావార్త

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వేములపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం ఎనగందుల బాబు (34) కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాదులో నివసిస్తున్నారు. కొంతకాలంగా బాబు పనులకు వెళ్లకుండా మద్యానికి అలవాటు పడడంతో భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి నాలుగు రోజుల క్రితం మృతుడు ఆయన భార్య సంధ్యకు మద్య గొడవ చోటు చేసుకోవడంతో పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. దీంతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న బాబు కింద పడడంతో తలకి గాయమై ఈ క్రమంలో బాబు ఈ నెల 17న వేములపల్లి కి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు వైద్య చికిత్స చేయించారు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురై క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

## నేడు విద్యార్థులకు 90 బంక్ బెడ్స్ పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

పర్వతగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

నేడు మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రోటరిక్లబ్ సహకారంతో 90 బంక్ బెడ్స్ సుమారు 14లక్షల విలువ కలిగినవి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్‌నాగరాజు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు ఉదయం 11 గంటలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# గంగారం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై ప్రచారం

*గంగారం ఏప్రిల్ 20 ప్రభాతవా*

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్ పై ప్రచార కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు, మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం తిరుమలగండి,పుట్టాలబుపతి,మడగూడెం,గంగారం, పందెం,కోడిసలమిట్టా, లో చేపట్టారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సుంకరబోయిన మోగిలి పాల్గొని పలు గ్రామలలో బైక్ యాత్ర చేపట్టి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు భారత రాజ్యాంగం లక్షణాలు ప్రపంచంలో లిఖించబడిన ప్రతి రాజ్యాంగానికి సాధారణ మరియు విశిష్ట లక్షణాలు ఉంటాయి. రాజ్యాంగ రచన సమయానికి ఆ దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సాంస్కృతిక చారిత్రక పరిస్థితులు ఈ లక్షణాలలో చోటు చేసుకుంటాయి అలాంటి లక్షణాలు భారత రాజ్యాంగంలో కూడా చాలా ఉన్నాయి.అతిపెద్ద భారత రాజ్యాంగం, దృడ అదృఢ రాజ్యాంగం, సమాఖ్య ఏక కేంద్ర రాజ్యం, పౌరసత్వం , ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు , ప్రాథమిక విధులు, పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, ఏక కేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య వ్యవస్థ. గల గొప్ప లక్షణాలు కలిగిన రాజ్యాంగం దీనిని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి బాధ్యత ఉంది అని రాజ్యాంగం ఉన్నంతవరకే దేశంలోని ప్రజలు పరిపాలన సురక్షి తంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఈసం రామ,మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు,మాజీ వైస్ ఎంపిపి,మూడీగా వీరభద్ర పోతయ్య,మండల నాయకులు,రాదరపు కొమురయ్య,గిరాగని శంబయ్య,రామారావు,సాంబయ్య,నర్సా క్క,తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ చేసుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే దృస్పచారం చేస్తుంది

**బిఆర్ఎస్ కళ్ళుండి చూడలేని కబుదుల్లాగా ప్రవర్తిస్తుంది**

**బిఆర్ఎస్ పార్టీ ప్రోటోకాల్ లేకుండా ఎక్కడ కూడా మంత్రి సీతక్క కుమారుడు పాల్గొనలేదు ఇది వాస్తవం : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**

*కొత్తగూడ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజా ధారణ పొందుతుంటే కల్లుండి కబోదిల ప్రవర్తిస్తున్న టీఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ బడే నాగజ్యోతి, మండల నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క కొత్తగూడ,గంగారం మండలాల స్థితిగతులపై అణువణువు ఆమెకు తెలుసు అందుకే ఈ మండలాల అభివృద్ధికి 98 కోట్లు మంజూరు చేసి 18 కోట్ల సిసి రోడ్ల నిర్మాణం చేసిందన్నారు. రేవంత్ సర్కార్ రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా చేసిందన్నారు. యువత అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలతో పెద్దపీట వేసిందన్నారు. ప్రోటోకాల్ లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలలో ఎక్కడ కూడా మంత్రి సీతక్క కుమారుడు సూర్య పాల్గొనలేదని, ఉంటే ఆధారంతో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ప్రజలు ఊరుకోరని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం బిఆర్ఎస్ పార్టీకి చెపుతారని ఆయన అన్నారు. రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, మాజీ ఎంపీపీ బానోత్ విజయ, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపాయ, నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాలవత్ సురేష్, వల్లపు రంజిత్, నోముల ప్రశాంత్, యాదగిరి కిరణ్, సిరిగిరి సురేష్, మోలాన తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

*పరకాల ఏప్రిల్ 20 (ప్రభాత వార్త)*

అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పరకాల అగ్నిమాపక శాఖ అధికారి భద్రయ్య అన్నారు. ఈ నెల 14న ప్రారంభమైన అగ్ని మాపక వారోత్స వాలు అదివారం ముగిశాయి. ఈ సందర్భంగా పరకాల అగ్నిమాపక కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముగింపు సమావేశానికి పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అజాగ్రత్తగా వ్యవ హరిస్తున్నారని దీని వల్లనే తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నా యని పేర్కొన్నారు. అగ్ని ప్రమాద నివారణ చర్యలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఏ మాత్రం ప్రమాదాలు జరగవని ఆస్తి కూడా ఏ మాత్రం నష్టం జరగదని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101కు ఫోన్ చేసి తమకు సమాచారం ఇవ్వాలని అగ్నిప్రమాదాల నుంచి విముక్తి కలిగేందుకు ఆస్తులను రక్షి ంచుకునేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకో వాల్సి న జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ , కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ హాకీ క్లబ్ నూతన అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి లను ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు హాకి క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమా మహేశ్వర్, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి. సజ్జు లను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో గత 60 సంవత్స రాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఆరెల్లి రమేష్, ఎండి. యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే. రాజేష్, ఎస్. విక్రమ్, ఏం. విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*గంగారం ఏప్రిల్ 20ప్రభాతవా*

మ్తండలం లోని గంగారం గ్రామానికి చెందిన వజ్జ శ్రీధర్ కు



మంజూరైన సీఎం ఆర్ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిని చేశారు మంత్రి సీతక్క చొరవతో శ్రీదరకు సీఎం ఆర్ఎఫ్ నుండి రూ,,1లక్ష మంజూరు అయ్యాయని గంగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ,ఇంచార్జి,సుంకరబోయిన మోగిలి,మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈసం రమ, జిల్లా నాయకులు శంబయ్య ప్రధాన కార్యదర్శి రాదరపు కొమురయ్య,బొమ్మగాని వెంక్కన్న, మహిళా అధ్యక్షురాలు నర్స క్క తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశించిన గడువులోగా వివో ల ఆడిట్ పూర్తి చేయాలి

**వర్ధన్నపేటలో వివో ల 202425 వార్షిక ఆడిట్ ప్రారంభం**

**ఆడిట్లో తప్పులు దొరికితే చర్యలు తప్పవు**

**ఏపీఎం వేణు సిసి గోలి కొముర్య**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

నిర్దేశించిన గడువులోగా గ్రామైక్య సంఘాల కు సంబంధించిన 2024 25 ఆర్థిక లావాదేవీల వార్షిక ఆడిట్ ను పూర్తి చేయుటకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వర్ధన్నపేట ఏపిఎం వీర్ల వేణు సిసి గోలి కొమురయ్యలు సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న వివో వార్షిక ఆడిట్ ఆదివారం వర్ధన్నపేటలో ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల అధ్యక్షులు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్దేశించిన గడువులోగా ఆడిట్ లను పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించే వివో ఎల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆడిట్లో తప్పులు దొరికినట్లయితే సంబంధిత బాధ్యులపై పై అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో భగవాన్ అండ్ కో చార్టెడ్ అకౌంటెంట్ వారి ప్రతి నిధులు, దమ్మన్నపేట సీసీలు రమేష్ స్వామి దమ్మన్నపేట బండౌతాపురం కట్రాల నల్లబెల్లి రామవరం దివిటిపల్లి వివో ల అధ్యక్షులు వివో సహాయకులు జ్యోతి సుభద్ర కొండేటి సుమన్ మంజుల గడ్డం సుజాత శిరీష విక్టోరియా రాణి మంజుల ఇందిరా కంప్యూటర్ ఆపరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో వర్గ వీబేదాలు మరోసారి భగ్గుమన్నాయి

**-సామాజిక వర్గల్లో చేరో వైపు వర్గ విబేధాలు**

**-రజతోత్సవ సన్నహక సమావేశంలో బయటపడ్డ విభేదాలు**

**-ఒంటెద్దు పాకడలతో వ్యవహరిస్తున్న మాజీ మంత్రి**

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**



***మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:***
బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నహాక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీలో వర్గ విభేధాలు బయటపడ్డాయి. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24సంవత్సరాలు పూర్తిచేసుకొని 25వ వసంతలంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వరంగల్‌జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన భారీ రజతోత్సవ సభ సన్నహక సభల సాక్షిగా మహబూబాబాద్‌లో మరోసారి వర్గవిభేదాలు బయటపడ్డాయి. ఈ మేరకు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు జిల్లా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మహబూబాబాద్ నియోజకవర్గానికి సత్యవతి రాథోడ్‌ను ఇంచార్జ్ ఇవ్వడంతో పాటు సభను విజయవంతం చేసేలా బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఏర్పాట్లలో మునిగి తెలిన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సన్నహక సమావేశాల్లో భాగంగా ఇటీవల మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో తనకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా సన్నహాక సమావేశాన్ని నిర్వహించారని ఇది ఎంతమాత్రం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అందరు కలసి కట్టుగా సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని సూచించగా మహబూబాబాద్‌లో మాత్రం ఎవరికి వారు యమునా తీరే అన్న చందంగా మారడంతో పాటు ఒంటెద్దు పోకడలు ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నహక సమావేశంలో తనకు కనీసం సమాచారాన్ని కూడా ఇవ్వలేదని మాజీమంత్రి సత్యవతిపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పార్టీకి తీరని నష్టం వాటిల్లే ప్రమాధం ఉందని ఎమ్మెల్సీ రవీందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి చర్యలను మానుకొని అందరిని సమన్వయంతో కలుపకపోయి బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం అయ్యేలా కృషిచేయాలని కోరారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వెంకటరెడ్డి, వేణు, రఘు, శ్రీను, కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఇంద్రవెల్లి అమరుల ఆశయం కోసం పోరాడుదాం



***మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్20,ప్రభాతవార్త:***
ఇంద్రవెల్లి ఆశయ సాధన కోసం పోరాడుదామని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసిలు సాగుచేసుకుంటున్న భూములపై హక్కులు కల్పించాలని కోరుతూ 1981ఏప్రిల్ 20న తలపెట్టిన బహిరంగ సభకు వేలాదిగా తరలివస్తున్న క్రమంలో అమాయక ఆదివాసి గొండులపై 144సెక్షన్ విదించి బుల్లెట్ల వర్షం కురిపించడంతో 20మంది దాకా మరణించడంతో పాటు అనేకమంది గాయాలపాలైయ్యారన్నారు. ఆదివాసి ప్రాంతంలోని 5,6వ షెడ్యుల్స్ 1/70చట్టాన్ని అమలు చేయాలన్నారు. లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్, భాగ్యమ్మ, గుజ్జు దేవెందర్, పాపయ్య, మధు, మహేష్, ఆనంద్‌కుమార్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ జనగామ శాఖ ఆదర్శంగా ఎదగాలి

**-ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్**

**- ఐఎంఏ జనగామ అధ్యక్షునిగా డా.జె.బాలాజీ**




***జనగామ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:***
వైద్యవృత్తిలోకి కొత్తగా వచ్చే వారికి చక్కని మార్గదర్శనం చేసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంస్థలో జనగామశాఖ ఆదర్శ వంతమైన శాఖగా గుర్తింపు పొందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డా. జె.రామచంద్రు నాయక్ సూచించారు. శనివారం రాత్రి జనగామలోని ఒక వేడుకల మందిరంలో జరిగిన ఐఎంఏ జనగామ శాఖ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో డా. రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐఎంఏ జనగామశాఖ అధ్యక్షుడు డా. జె.బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో విప్ మాట్లాడుతూ ఏ సంస్థలోనైనా పరస్పర సహాకారభావం కలిగి ఉంటే ప్రగతి సాధన సుసాధ్యం అన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. ద్వారాకానాథరెడ్డి నూతన కార్యవర్గ సభ్యుల చేత పదవీ ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు. డా.జె.బాలాజీ మాట్లాడుతు 1993లో చార్టర్ అధ్యక్షునిగా, డా.ఎస్. రాంనర్సయ్య, చార్టర్ కార్యదర్శిగా డా. డి.లవకుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభం చేసిన జనగామ శాఖ సాధించిన మైలు రాళ్లలో ప్రధానంగా రాష్ట్ర సభ జనగామలో నిర్వహించి జాతీయ స్థాయిలో ఉత్తమ బ్రాంచి అవార్డు సాధించిన ప్రగతికి తగ్గట్టుగా తమ కార్యవర్గం పనిచేసి సంస్థ ప్రతిష్టను కాపాడుతామన్నారు. సమావేశంలో విశిష్టఅతిథిగా పాల్గొన్న జనగామ శాసన సభ్యుడు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన, పనిపరంగా సంతృప్తి ని ఇచ్చే వైద్య రంగంలో చేరిన డాక్టర్లను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వైద్యుడు ప్రత్యక్ష దైవం అన్నారు. ఇన్స్టాలేషన్ అధికారి ని ఐఎంఏ పూర్వ అధ్యక్షుడు డా.డి.లవకుమార్ రెడ్డి పరిచయం చేయగా ముఖ్య అతిథిని సీనియర్ డా.జె.వెంకటేశ్వర్లు సభకు పరిచయం చేశారు. నూతన కార్యావర్గాన్ని అభినందిస్తూ రాష్ట్ర కోశాధికారి డా.దయాల్ సింగ్, జిల్లా వైద్యాధికారి డా.మల్లికార్జున్ రావు, తక్షణ పూర్వ అధ్యక్షుడు డా.ఏ. శ్రీనివాస్, తక్షణ పూర్వ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య, సీనియర్ లీడర్స్ డా.సిహెచ్ రాజమోళి, ఎల్.లక్ష్మినారాయణనాయక్, డా.పి.సుగుణకర్ రాజు, డా.రవీందర్ గౌడ్, డా.జి.గోపాల్ రెడ్డి, డా. కల్నల్ బిక్షపతి, డా.ఎం. ఇన్నారెడ్డి, డా.స్వప్న లింగమూర్తి, డా.విజయలక్ష్మీ, డా.ప్రీతీ దయాల్, డా.ఎల్. అశోక్, లయన్స్ ఇంటరనేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం వ్యాఖ్యాతలుగా డా. స్వప్న రాథోడ్, డా.రంజిత్ కుమార్, డా.విజ్ఞశ్రీ వ్యవహరించగా, కార్యదర్శి డా. ఏ. శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, కార్యదర్శులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముఖ్యఅతిథి, అభిమానులు ఘనంగా సన్మానం చేశారు.

# సీసీఐ పత్తికొనుగోలులో జరిగిన అవినీతిపై నిజాలు నిగ్గుతీర్చాలి

**- బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి**

**- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్**

***ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :***
జనగామ జిల్లాలోని వ్యవసాయ జనగామ గ్రేన్ మార్కెట్, కొడకండ్ల మార్కెట్, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ల పరిధిలో సిసిఐ పత్తి కొనుగోలులో జరిగిన అవినీతిపై విజిలెన్స్ అధికారులు నిజ నిజాలు నిగ్గు తీర్చాలని, అలాగే బాధ్యులైన జిల్లా అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు పాత్ర ఉన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాలోని జనగామ వ్యవసాయ గ్రేన్ మార్కెట్ అదేవిధంగా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ల పరిధిలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో దొంగ టిఆర్‌లతో కోట్ల రూపాయలు కొల్లగొట్టి సొమ్ము చేసుకున్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లాస్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు పాత్ర ఉన్న ప్రతీఒక్కరిపై నిజ నిజాలు నిగ్గ తేల్చి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో భూక్యా చందునాయక్ విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లా పరిధిలోని పైన తెలుపబడిన మూడు వ్యవసాయ మార్కెట్లో పరిధిలో 15పత్తి మిల్లులు ఉన్నాయని, ఈ 15మిల్లులలో ప్రభుత్వం రైతు సంఘం పోరాట ఫలితంగా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కానీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లాస్థాయి అధికారుల నుండి క్రిందిస్థాయి అధికారుల వరకు ఆన్లైన్ తక్ పట్టీలు సంబంధం లేని వ్యక్తులపై టీఆర్ సృష్టిస్తూ, ఐడి నెంబర్లు సృష్టించి ప్రతి కింటాకు 22రూపాయల చొప్పున సుమారు కోటి 20లక్షల రూపాయలు ఈమూడు మార్కెట్లో పరిధిలో అక్రమ పద్ధతిలో చేతులు మారినట్టు ఈనెల 19 జనగామ వ్యవసాయ మార్కెట్‌లో విజిలెన్స్‌శాఖ వారు విచారణ చేసి కేవలం 100తక్ పట్టీలు తీసుకువెళ్లినట్టు వివిధ పత్రికలలో వచ్చిన పరిస్థితి ఉందని, కానీ ఈ మార్కెట్ల పరిధిలో అనేక చిల్లర కాంటాలు ఉన్నాయని, కాబట్టి చిల్లర కాంటల నిర్వాహకులతో మార్కెట్ పాలక కమిటీ అధికారులు కుమ్మక్కై ప్రతి చిల్లర కాంట నిర్వహకుల వద్ద నుండి 30వేల రూపాయలు అక్రమంగా వసూలుచేసి ఎటువంటి లైసెన్స్‌లేని చిల్లర కాంటాలవారు కొన్నపత్తిని తప్పుడు పద్ధతులలో టిఆర్ నెంబర్లు సృష్టించి సిసిఐ అధికారులకు కొంత మొత్తంలో మూట చెప్పి కోట్ల రూపాయలు దోచుకున్నారని



అదేవిధంగా కాటన్ మిల్లు యజమానులు రైతుల వద్ద ప్రైవేటుగా తక్కువ ధరకు కొనుగోలు చేసిన పత్తిని తిరిగి దొడ్డిదారిన టిఆర్, ఐడి నెంబర్లు సృష్టించి సిసిఐకి అమ్మి సొమ్ము చేసుకున్న పరిస్థితి ఉన్నదని కాబట్టి కాటన్ మిల్లులో యజమానులు చిల్లరకాంట నిర్వాహకుల వద్ద సిసిఐ అధికారుల వద్ద సుమారు రెండు కోట్ల రూపాయలు తప్పుడు పద్ధతులలో దొడ్డిదారిన అక్రమంగా కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని, అదేవిధంగా జనగామ వ్యవసాయ మార్కెట్‌కు ప్రతి వార్షిక సంవత్సరం సుమారు 10కోట్ల వరకు ఆదాయం వస్తున్నదని అట్టి ఆదాయాన్ని మార్కెట్ అభివృద్ధికి అదేవిధంగా మార్కెట్ పరిధిలోని లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాలలో ఐదు ఎకరాల చొప్పున భూమి సేకరించి రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాలను ఏర్పాటు చేయాలని మార్కెట్‌కు ధాన్యం విక్రయించడానికి తెస్తున్నటువంటి రైతులకు ఉచిత భోజన వసతి కల్పించాలని, అదేవిధంగా రైతులకు మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ లో 2016నుండి నేటి వరకు సుమారు 8సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇనాం పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులు మార్కెట్ కు తెస్తున్న అన్ని ఉత్పత్తులను ఇనాములో కొనుగోలు చేయకుండా రైతులను మోసగిస్తూ భారీ ఎత్తున అక్రమ సంపాదన చేసుకుంటున్నారని, మార్కెట్‌కు వచ్చే సెస్ నిధులను రైస్ మిల్లులు పత్తి మిల్లుల వద్ద వసూలు చేసి మార్కెట్ అభివృద్ధికి కాకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్న సందర్భాలు అనేకముంటున్నాయన్నారు. మార్కెట్ నిధులపై పత్తి కొనుగోలు పై పల్లి కాయ కొనుగోలుపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి బాధ్యులైన జిల్లా సాయి మార్కెటింగ్ అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు నిజానిజాలు నెగ్గ తేల్చి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.